## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:350 | బుధవారం,జూలై 23, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00




# ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

## జగ్‌దీప్ ఆయురారోగ్యాలతో ఉండాలని మోదీ ఆకాంక్ష

ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా సమర్పించగా.. మంగళవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దానికి ఆమోదం తెలిపారు. ఈ సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయం హోంమంత్రిత్వ శాఖకు తెలియజేసింది. అలాగే దీనికి సంబంధించి త్వరలో నోటిఫికేషన్ జారీ కానుంది. అనారోగ్య కారణాలతో ధన్‌ఖడ్ రాజీనామా చేస్తున్నాట్లుగా ప్రకటించారు. అయితే ఆయన రాజీనామాపై ఎలాంటి అనుమానాలు ప్రభుత్వం పక్షాన వ్యక్తం కాలేదు. సరికదా ఆయన ఆయురారోగ్యా లతో ఉండాలని కోరుకుంటున్నానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఉప రాష్ట్రపతి పదవితో సహా వివిధ హోదాల్లో ధన్‌ఖడ్ దేశానికి సేవలు అందించారని అన్నారు. రాజ్యసభ ఛైర్మన్ హోదాలో పార్లమెంటు- వర్షాకాల సమావేశాల తొలిరోజున కార్యక్రమాలను సజావుగా నిర్వహించిన ధన్‌ఖడ్.. రాత్రి కల్లా అనూహ్యంగా రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. అనారోగ్య కారణాల వల్లే తాను పదవి నుంచి వైదొలుగుతున్నట్లు- అందులో పేర్కొన్నారు.

2లో

# పంటల వివరాలపై సమగ్ర ‘శాటిలైట్ సర్వే’: సీఎం చంద్రబాబు



అమరావతి: పంటల వివరాలపై సమగ్రంగా ‘శాటిలైట్ సర్వే’ నిర్వహించాలని, ల్యాండ్ రీసర్వే తర్వాత వ్యవసాయ రికార్డుల నవీకరణ చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు. వ్యవసాయం- అనుబంధ రంగాలు, నీటి నిర్వహణపై మంగళవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని కాలువలకు నీళ్లు వదలాలని ఆదేశాలు జారీ చేశారు.

“47 లక్షలకు పైగా ‘అన్నదాత సుఖీభవ’ లబ్ధిదారుల ఈ-కేవైసీ పూర్తయింది. త్వరలో సాగునీటి సంఘాలతో నేరుగా వర్చువల్ సమావేశాలు నిర్వహిస్తాం. యాప్ ద్వారా మత్స్యకారులకు సముద్ర, మత్స్యసంపద వివరాలు తెలియజేయాలి” అని సీఎం అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు

# పేదలకు చేరాలి

**ప్రభుత్వ లక్ష్యలు నెరవేరేలా కలెక్టర్లు కృషి చేయాలి**

**పథకాల ఫలితాలు అందేలా క్షేత్రస్థాయి చర్యలు**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు మంత్రుల ఆదేశం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకంగా వ్యవహరించాలని, ఆయా సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,

2లో

# లాభాల్లో ప్రారంభమై... ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

ముంబయి: క్యూ1 ఫలితాల జోష్‌తో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ఎటెర్నల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. అయితే, అమెరికాతో ట్రేడ్ డీల్‌పై ఇంకా స్పష్టత రాకపోవడం, ట్రంప్ నిర్దేశించిన గడువు ఆగస్టు 1 దగ్గర పడుతుండడంతో మదుపర్లు అప్రమత్తత పాటించారు. దీంతో సూచీలు స్వల్ప నష్టాల్లో ముగిశాయి.

సెన్సెక్స్ ఉదయం 82,527.43 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,200.34) లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,110.63- 82,538.17 మధ్య కదలాడిన సూచీ.. చివరికి 13.53 పాయింట్ల నష్టంతో 82,186.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 29.80 పాయింట్ల నష్టంతో 25,060 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.36గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటెర్నల్, టైటాన్, బీఈఎల్, మారుతీ సుజుకీ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బీఐ, రిలయన్స్, ఎల్‌అండ్‌టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.49 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,396 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధం: డిప్యూటీ సీఎం భట్టి



హైదరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సచివాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించామన్నారు.

“కులగణన అవసరం లేదని భాజపా మొదట మాట్లాడింది. తెలంగాణ ప్రభుత్వం, రాహుల్ గాంధీ ఒత్తిడితో జనగణనలో కులగణన చేరుస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు.

2లో

## రాష్టం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి: మంత్రి పొన్నం



హైదరాబాద్: బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు సాధ్యమేనని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. “రామచందర్‌రావు మరోసారి తన నిజస్వరూపం బయట పెట్టుకున్నారు. బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చడం అసాధ్యం అంటున్నారు. పొరుగు రాష్ట్రం తమిళనాడులో రిజర్వేషన్లు పెంచారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన భాజపా ఎంపీలు రాజీనామా చేయాలి. ఎంపీలు రాజీనామా చేస్తే బీసీ రిజర్వేషన్లు ఎందుకు అమలుకావో చూస్తాం. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. బీసీ వర్గాలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోం” అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణ టెట్ ఫలితాలు విడుదల



తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ ఫలితాలు రిలీజ్ అయ్యాయి. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సచివాలయంలో ఫలితాలను విడుదల చేశారు. జూన్ 18 నుంచి 30వ తేదీల మధ్య ఆన్‌లైన్ మోడ్‌లో పరీక్షలు జరిగాయి. టెట్ పరీక్షకు మొత్తం 1,37,429 మంది హాజరయ్యారు. కాగా, కేవలం 33.98 శాతం మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 30,649 మంది అభ్యర్థులు అర్హత సాధించారు.

# సంపాదకీయం

## సృష్టి.. స్థితి.. లయంలో గాజా

యుద్ధ బీభత్సాన్ని వ్యక్తం చేయలేని భాష ప్రపంచంలోనే ఉండదు. యుద్ధం ఏ స్థాయిదైనా కావచ్చు. అది ఆదిమ తెగల మధ్యదీ కావచ్చు, సమ ఉజ్జీల మధ్యదీ కావచ్చు. భాషలో ఒకపట్టాన వర్ణించలేని యుద్ధాలు చాలా అరుదు. మానవ సమూహాలన్నీ ఏదో ఒక దశలో యుద్ధంతో సహజీవనం చేశాయి. అందుకే వీర కావ్యాలూ గాథలూ లేని మానవ సమూహమే లేదు. కానీ నిరంతర బీభత్సమై, కిరాతకమై, నరమేధమై, సర్వస్వ హననమైన యుద్ధాలు మనుషుల విషాద వ్యక్తీకరణ సామర్థ్యానికే సవాలుగా నిలుస్తాయి. ఆ యుద్ధాలకు దూరంగా నివసించే మనుషులకు అదింకా కష్టంగా మారుతుంది. 2023 అక్టోబరు 7 నుంచి గాజాలో జరుగుతున్న జీవన విధ్వంసంపై ఇంకా గొంతుకలు పూర్తిగా పెగల్లేని పరిస్థితే ఉంది. మాటలకు తడుముకోవటమే ఉంది. వాక్యాల కోసం వ్యాకులత చెందటమే ఉంది. భావాల కోసం భాషలను గాలించటమే ఉంది. దృశ్యాలను ప్రదర్శించలేని అశక్తతే ఉంది. మన అనుభవం పూర్తిగా ఆకళింపు చేసుకోలేని, ఊహించుకోలేని విచ్ఛిన్న, విషాదకర, వివర్ణ పరిస్థితి గాజాలో నెలకొంది. నమ్మశక్యం కాకపోయినా ఇది నిజం! కిందామీదా పడుతూ నిటారు కఠిన కొండ శిలలను ఎక్కి చుట్టూ పరచుకున్న ప్రపంచాన్ని ఎంతమేరకు చూడగలమో అందులో వెయ్యోవంతు స్థాయిలోనే ఇప్పుడు గాజా బీభత్సాన్ని చూడగలం. అది అసంపూర్ణం. అసమగ్రం. అయినా ఆ పరిమిత దృశ్యమే అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. జరుగుతోన్న దారుణాలకూ కిరాతకాలకూ చరిత్ర మూలాల్లోకి వెళ్లేలా చేస్తోంది.

సరిహద్దు గోడలనూ, ఇనుపముళ్ల కంచెలనూ పగలగొట్టి హమాస్ తీవ్రవాద ప్రేరేపితులు (2023 అక్టోబరు 7) ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1200 మందికి పైగా చంపేశారు. ఎంతో మందిని బందీలుగా పట్టుకెళ్లారు. ఆ దారుణాన్ని అందరూ ఖండించారు. ప్రజాస్వామ్య స్ఫూర్తినీ, సాంస్కృతిక భిన్నత్వాన్నీ మనసావాచాకర్మణా కోరుకునే వారిని నిలువెల్లా కలచివేసిన సంఘటన అది. అయినా హమాస్ లాంటి సంస్థలను ఎదుర్కొనటానికి యుద్ధాన్నే పరిష్కారంగా వారు భావించటం లేదు. ఏదో ఒక మిషతో గాజాపై యుద్ధాలు ప్రకటించటం, దాడులు చేయటం ఇజ్రాయెల్‌కు కొత్తకాదు. 2014 నాటికే గాజాపై 12 సార్లు ఇజ్రాయెల్ యుద్ధానికి పాల్పడిన విషయాన్ని ప్రముఖ ఫ్రెంచ్ చరిత్రకారుడు జీన్ పియర్ ఫిలియు పదేళ్ల కిందటే చెప్పారు. ఆ యుద్ధాల్లో ఇజ్రాయెల్ వేలాది మందిని చంపేసింది. అనేక భౌతిక సౌకర్యాలను విధ్వంసం చేసింది.

మధ్య ఆసియాలోనే కాదు, ప్రపంచంలోని ఏ దేశమూ ఇజ్రాయెలంత శత్రుదుర్భేద్యంగా ఉండదు. ఏదో చేస్తారన్న అనుమానంతో, అంచనాతో, ముందుగానే పడగొట్టాలనే ఆలోచనతో చుట్టుపక్కల దేశాలపై దాడులు చేయటంలో ఇజ్రాయెల్‌కు సాటి వచ్చే దేశమేదీ లేదు. అత్యాధునిక ఆయుధాలతో, డ్రోన్లతో, సైబర్ సెక్యూరిటీతో, క్షిపణి రక్షణ వ్యవస్థలతో, పటిష్ఠ గూఢచర్యంతో, అణ్వస్త్రాలతో ఇజ్రాయెల్ నెలకొల్పుకున్న ఆధిపత్యాన్ని సవాల్ చేయగలిగిన పరిస్థితి ఇరుగుపొరుగున కనపడదు. అయినా హమాస్ దాడితో తన అస్తిత్వానికే ముప్పు ఏర్పడిందనే కారణంతో గాజాపై 20 నెలలుగా కనీవినీ ఎరగని రీతిలో దాడులు చేస్తోంది. ఒక చిన్న ప్రదేశంపై చరిత్ర చూడని దాడులకు పాల్పడుతూ ఇప్పటికే 60 వేలకు పైగా మరణాలకు కారణమైంది. ఆహార పదార్థాలను అందనీయటం లేదు. మందులను చేరనీయటం లేదు. వితరణ హస్తాలనూ విరిచేస్తోంది. వేలభవనాలను శిథిలాలుగా మార్చుతోంది. మంచినీరునూ పారనీయటం లేదు. కరెంటుకు అంతరాయాలు సృష్టిస్తోంది. పాఠశాల భవనాలను కుప్పకూల్చుతోంది. ఆసుపత్రులపైనా బాంబుల వర్షం కురిపిస్తోంది. సొరంగాలు పేలుస్తోంది. ప్రాణం నిలుపుకోటానికి అవసరమైన ప్రతిదాన్నీ పనికి రాకుండా చేస్తోంది.గాజా (గాజా స్ట్రిప్) అనేది 140 చదరపు మైళ్ల ప్రాంతం. దాని సృష్టే కృతకమైంది. 1948 నాటి యుద్ధ సమయాన అసంబద్ధ సరిహద్దులతో దాన్ని ఏర్పరచారు. ప్రాచీన నాగరికత చరిత్రలో ఘనమైన పాత్రను పోషించిన ఒక నగరాన్నీ దాని చుట్టుపక్కల ప్రాంతాన్నీ.. విశాల పూర్వ పాలస్తీనాతో సంబంధాలను తెంచి సామాజిక జీవనాడులను ఛిన్నాభిన్నం చేసిన దృశ్యమే 77 ఏళ్లుగా అక్కడ ఉంది. 28 మైళ్ల పొడవు, ఉత్తరాన 4.3 మైళ్ల వెడల్పు, దక్షిణాన 7.8 మైళ్ల వెడల్పు, మళ్లీ మధ్యలో 3.4 మైళ్లకు కుదింపు.. పశ్చిమాన మధ్యధరా సముద్రం.. ఇలా భౌగోళికంగా అసహజ సరిహద్దులను నిర్దేశించిన గాజాకు.. 1948 నుంచి విషాదాలు, వైపరీత్యాలు వెన్నాడుతూనే ఉన్నాయి. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన పరిమితులను అతిక్రమించి పాలస్తీనాకు కేటాయించిన (44శాతం) భూభాగంలో అధికభాగాన్ని 1948లో బలవంతంగా స్వాధీనం చేసుకోవటంతోనే ఇజ్రాయెల్ ఆక్రమణల చరిత్ర మొదలైంది. మరోవైపు గాజా ప్రాంతాన్ని ఈజిప్టు, వెస్ట్‌బ్యాంకు ప్రాంతాన్ని జోర్డాన్ ఆక్రమించటంతో పాలస్తీనా ప్రజలకు తమదంటూ స్వేచ్ఛగా మసలే భూభాగమే లేకుండా పోయింది. ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకున్న ప్రాంతాల్లో పాలస్తీనా ప్రజల్లో భయోత్పాతాన్ని కలిగించటానికి వందలాది గ్రామాలను నేలమట్టం చేశారు. ప్రజలను తరిమేసిన తర్వాత గ్రామాల అవశేషాలను లేకుండా చేశారు. చచ్చీచెడి ఎవరైనా పాలస్తీనా వ్యక్తి మమకారంతో స్వప్రాంతానికి వచ్చినా తన గ్రామం ఎక్కడుందో కనిపెట్టలేని దుస్థితికి తీసుకువచ్చారు.ఇజ్రాయెల్ ఘాతుకాలకు భీతావహులై పారిపోయిన ప్రజలు గాజాకు చేరుకున్నారు. 1948కి ముందు గాజాలో 80 వేల మంది ప్రజలు మాత్రమే ఉండేవారు. ఇజ్రాయెల్ తరిమివేయటంతో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని 2,50,000 మంది గాజాకు తరలి వచ్చారు. అప్పటి నుంచీ గాజా శరణార్థుల మెజారిటీ ప్రాంతమైపోయింది. ప్రపంచంలోనే ఒక చిన్న ప్రదేశంలో అత్యధిక శరణార్థులున్న ప్రాంతంగా గాజా మారిపోయింది. అదొక సంక్షుభిత పరిస్థితి. ప్రస్తుతం 24 లక్షలు ఉన్న గాజా జనాభాలో 70 శాతం మంది శరణార్థుల కుటుంబాలకు చెందినవారే! జనాభాలో సగం మంది 18 ఏళ్లలోపు వాళ్లే. కిక్కిరిసిన జనసాంద్రతలో గాజాకు సాటివచ్చే ప్రాంతమే లేదు! 1948 నుంచి 1967 వరకూ గాజా ఈజిప్టు పాలన కింద ఉన్నా తన రాజ్యంలో విలీనం చేసుకోలేదు. గాజా వాసులకు పౌరసత్వాన్నీ ఇవ్వలేదు. స్వేచ్ఛగా ఈజిప్టుకు వచ్చిపోయే పరిస్థితినీ కల్పించలేదు. రహస్య సొరంగాలను తవ్వి ఆ మార్గాల ద్వారా ఈజిప్టులోకి ప్రవేశించి, మారుపేర్లతో కూలీలుగా వెళ్లటం, అక్రమంగా సరుకులు కొనుగోళ్లు, అమ్మకాలు చేయటం జీవన వ్యాపారమైంది. 1988లో హమాస్ ఏర్పడి, 2006లో గాజాలో అధికారాన్ని సొంతం చేసుకున్న తర్వాత సొరంగాల వ్యవస్థ (500 కిలోమీటర్లు) విస్తృతమైంది. సొరంగాలు ఆర్థిక జీవన కేంద్రాలుగా, సమరవ్యూహ%-%రక్షణ క్షేత్రాలుగా మారాయి.1967 నాటి యుద్ధంలో గాజాను ఇజ్రాయెల్ స్వాధీనం చేసుకుంది. అంతకుముందు నుంచీ కూడా గాజాని ప్రమాదకరంగానే భావించింది. లక్షలాది శరణార్థులున్న చోటులో తీవ్ర ఇజ్రాయెల్ వ్యతిరేకతతో పాటు పాలస్తీనా విమోచన ఉద్యమాలూ అక్కడే ఊపిరిపోసుకున్నాయి. అందుకే గాజాను అన్ని విధాలుగా తొక్కిపెట్టటమే ఇజ్రాయెల్ భద్రతా వ్యూహంలో కీలకంగా మారింది. పగటిపూట కూలీలుగా పనిచేసి రాత్రి వెనక్కి వచ్చేసేలా 1967 తర్వాత గాజా ప్రజలకు కొంత వెసులుబాటు కల్పించినా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచటానికి ఏ విధంగానూ ప్రయత్నించలేదు. పరిశ్రమలు అభివృద్ధి కాలేదు. వ్యవసాయం విస్తరించలేదు. రవాణా సౌకర్యాలను పొడిగించలేదు. విద్యావ్యాప్తికి దోహదం చేయలేదు. అంతర్జాతీయ సహాయంపై ఆధారపడటం గాజా వాసులకు తప్పలేదు. ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచి ప్రభుత్వ వ్యతిరేకతను తగ్గించటానికి గాజాలో ఏ ప్రయత్నం జరగలేదు. నిరసన ప్రదర్శనలకు దిగినప్పుడూ, సైనికులపై రాళ్లు రువ్వినప్పుడూ, రాకెట్లను ప్రయోగించినప్పుడూ అసాధారణరీతిలో విరుచుకుపడి కాల్పులు జరపటం.. సామూహికంగా శిక్షలు విధించటం.. తీవ్రవాదులకు ఆశ్రయాలుగా ఉన్నాయనే నెపంతో ఇళ్లపై బాంబులు కురిపించటం.. విచారణలు లేకుండా జైళ్లల్లో ఉంచటం.. జనసంచారాన్ని నియంత్రించటం గాజాలో నిత్యకృత్యమైంది. ఇలాంటి దుర్భర పరిస్థితులు నుంచి యువకులు ఫిదాయీలుగా మారటం గాజాలో మొదలైంది.పాలస్తీనా కోసం పోరాడే సంస్థల్లో మొదట్లో లౌకిక, వామపక్ష దృక్పథంతో ఉండేవే ఎక్కువ. ఈ సంస్థలు అనుకున్న విధంగా ఫలితాలు సాధించలేకపోవటంతో హమాస్, ఇస్లామిక్ జిహాద్ లాంటి సంస్థలు గాజాలో బలాన్ని సంపాదించుకున్నాయి. ఏడు ప్రధాన సంస్థల్లో ఆ రెండు మాత్రమే మతదృక్పథంతో, జిహాద్ పేరుతో కార్యకలాపాలు నిర్వహించేవి.

# అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాలి

మొదటిపేజీ తరువాయి

వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు,కార్యదర్శులు, విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, భూభారతి, వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన, మౌలిక వసతుల ఏర్పాటు, వనమహోత్సవంలో మొక్కలు నాటడం, మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు, అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు పొంగులేటి తదితరులు మాట్లాడుతూ ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని,క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్లు, అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని, పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఎన్నో పథకాల ఫలితాలను వారికి అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దానికగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి ఆదేశాలకనుగుణం సాంఘిక, బిసి, మైనారిటీ–సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, హాస్టళ్లలో నిర్వాహణపై ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారంలో ఒక్కరోజు అధికారులందరూ ఆ హాస్టళ్లలో బస చేయాలని కలెక్టర్లను మంత్రులు ఆదేశించారు. ఈ సందర్భంగా



రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని, వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రులు శ్రీ పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమారులు జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. హాస్టళ్ల ప్రాంగణాల్లో పచ్చదనం పరిశుభ్రతల్లో భాగంగా శానిటేషన్‌ను చేపట్టాలని, అన్ని జిల్లాల్లో ఎగ్ టెండర్స్ పక్రియను త్వరలో పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో నెలకోసారి పేరెంట్స్ కమిటీ మీటింగ్‌లను ఏర్పాటు– చేయాలని సూచించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ లక్ష్యాల మేరకు అర్హు÷నై ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాలని, ఇసుక రవాణాలో లబ్ధిదారుడినికి ఉచితంగా అందజేయాలని, ఇసుక రవాణా విషయంలో లబ్ధిదారునికి ఎలాంటి భారం కలుగకుండా చూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు. ప్రతి వారం దీనిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రగతిని సమీక్షిస్తానని మంత్రి తెలిపారు. భూభారతిలో నమ్యో÷నై దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్లను ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యకార్యదర్శులు నదీమ్, ఎన్. శ్రీధర్, దానకిషోర్, నవీన్‌మిట్టల్, యోగితారాణా, క్రిస్టినా చొంగ్తూ, కార్యదర్శులు లోకేశ్‌కుమార్, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, విపి గౌతమ్, పిసిసిఎఫ్ సువర్ణ, ఇ.శ్రీధర్, సృజన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూ.199 కోట్ల విరాళాలపై పన్ను నోటీసులు.. కాంగ్రెస్‌కు చుక్కెదురు!




ఆదాయపన్ను నోటీసుకులకు సంబంధించి కాంగ్రెస్ పార్టీకి మరోసారి చుక్కెదురయ్యింది. రూ.199 కోట్ల విరాళాలపై పన్ను మినహాయింపు ఇవ్వాలని కోరుతూ చేసిన విజ్ఞప్తిని ఆదాయపన్ను అప్పీలేట్ ట్రైబ్యునల్ తోసిపుచ్చింది. ఆలస్యంగా రిటర్నులు దాఖలు చేయడం ఉల్లంఘన కిందకే వస్తుందని, చట్టప్రకారం మొత్తం ఆదాయానికి పన్ను చెల్లించాలని స్పష్టం చేసింది.

2017–18 సంవత్సరానికి సంబంధించి ఆదాయపన్ను రిటర్న్‌ల గడువు తేదీ డిసెంబర్ 31, 2018లో ముగియగా.. నిర్ణీత గడువులో రిటర్నులు దాఖలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైంది. 2019 ఫిబ్రవరి 2న వాటిని దాఖలు చేసింది. రూ.199 కోట్ల విరాళంలో రూపంలో వచ్చాయని చూపుతూ పన్ను మినహాయింపు కోరింది.

అయితే, దీనిని 2019లో పరిశీలించిన ఐటీ అధికారులు.. దాతల నుంచి ఎక్కువ మొత్తంలో విరాళాలు స్వీకరించినట్లు కనుగొన్నారు. ఒక్కొకరి నుంచి గరిష్ఠంగా రూ.2వేల వరకు మాత్రమే విరాళం ఇచ్చే ఆస్కారం ఉండగా.. 14.49లక్షలను నగదు రూపంలో తీసుకున్నట్లు గుర్తించారు. పన్ను మినహాయింపు విజ్ఞప్తిని తోసిపుచ్చిన ఐటీశాఖ అధికారులు.. మొత్తానికి పన్ను చెల్లించాలంటూ నోటీసులు పంపించారు. ఈ నిర్ణయాన్ని కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ టాక్స్ (అప్పీల్స్) సమర్థించారు. అనంతరం ఇన్‌కమ్ టాక్స్ అప్పీలేట్ ట్రైబ్యునల్‌కు వెళ్లినప్పటికీ తాజాగా అక్కడ కూడా చుక్కెదురైంది.

## అటవీశాఖలో మరో 100 పోస్టులకు ఏపీపీఎస్సీ నోటిఫికేషన్



ఏపీ అటవీశాఖలో ఇటీవల 691 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిన ఏపీపీఎస్సీ.. తాజాగా మరో 100 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసింది. అటవీశాఖలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ (ఎఫ్‌ఎస్‌వో) పోస్టులకు ఈనెల 28 నుంచి ఆగస్టు 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొంది. సెప్టెంబర్ 7న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించనున్నారు. ప్రిలిమ్స్, మెయిన్ పరీక్షలు రెండూ ఆబ్జెక్టివ్ రూపం లోనే ఆఫ్‌లైన్ మోడ్‌లో ఉంటాయి. మెయిన్ పరీక్ష తేదీని తర్వాత ప్రకటిస్తారు.డిగ్రీ/బీటెక్‌లలో నిర్దేశిత కోర్సులు అభ్యసించిన వారు ఈ పోస్టులకు అర్హులు. వేతన స్కేలు రూ.32,670 – 1,01,970 మధ్య ఉంటుంది. జులై 1, 2025 నాటికి అభ్యర్థుల వయో పరిమితి 18 నుంచి 30 ఏళ్లు మధ్య ఉండాలి. ఆయా వర్గాలకు రిజర్వేషన్లను బట్టి వయో సడలింపు ఉంటుంది. విద్యార్హతలు, దరఖాస్తు ఫీజు, దరఖాస్తు ప్రక్రియ, పరీక్ష కేంద్రాలు తదితర పూర్తి వివరాలను నోటిఫికేషన్‌లో చూడొచ్చు.

ఇటీవల 691 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అండ్ అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో 256 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (ఎఫ్‌బీఓ), 435 అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ (ఏబీఓ) పోస్టులు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు 2025, ఆగస్టు 5లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

## బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన సమస్యలు ఎదుర్కోవడానికి సిద్ధం: డిప్యూటీ సీఎం భట్టి

మొదటిపేజీ తరువాయి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ బిల్లుకు పార్లమెంట్‌లో అన్ని పార్టీల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తాం. కులగణనను క్యాబినెట్‌లో, శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదించాం. అసెంబ్లీలో మద్దతు తెలిపిన పార్టీలు పార్లమెంట్‌లోనూ మద్దతు తెలపాలి. ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం పొందగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ముందుకెళ్తాం.రాష్ట్ర భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు బీసీలంటే చిన్నచూపు ఉన్నట్లుంది. ఆయన పంపిన లీగల్ నోటీసులకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలుసు. భారత రాష్ట్ర సమితి ప్రజలను మభ్యపెట్టింది. అందరూ అలాగే చేస్తారని ఆ పార్టీ నేతలు అనుకుంటున్నారేమో. కులగణన సర్వేను చాలా పకడ్బందీగా, పారదర్శకంగా చేపట్టాం. అందుకే తెలంగాణను చూసి కేంద్రం కూడా కులగణనను ప్రకటించింది''అని భట్టి అన్నారు.

# ధన్‌ఖర్ రాజీనామాకు రాష్ట్రపతి ఆమోదం

మొదటిపేజీ తరువాయి

వైద్యుల సూచనల మేరకు ఆరోగ్యానికి ప్రాధాన్యమిస్తూ.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ)కు అనుగుణంగా నేను ఉప రాష్ట్రపతి పదవికి రాజీనామా చేస్తున్నా. బాధ్యతల నిర్వహణలో నాకు అండగా నిలిచిన రాష్ట్రపతికి కృతజ్ఞతలు. పదవీకాలంలో మేం చాలా ప్రశాంతమైన, అద్భుతమైన వర్కింగ్ రిలేషన్‌ను కొనసాగించాం. ప్రధాన మంత్రి, మంత్రి మండలికీ హృదయపూర్వక కృతజ్ఞతలు అని ధన్యవాదాలు చెప్పారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే ఆయన వైదొలగాలని నిర్ణయించుకున్నారు. దేశ 14వ ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన సోమవారం సాయంత్రం వరకూ ఆరోగ్యంగా కనిపించినప్పటికీ రాత్రికి అదే కారణంతో రాజీనామా చేయడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ధన్‌ఖడ్ రాజీనామా ఊహించని పరిణామమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. ఆరోగ్య అంశం కంటికి కనిపిస్తున్నా కనిపించనివి ఏవో దీనివెనక ఉండి ఉంటాయని అనుమానం వ్యక్తంచేసింది.

# రేషన్ కార్డుల పంపిణీ వేళ.. ప్రొటోకాల్ రగడ



సిద్దిపేట: సిద్దిపేట కలెక్టరేట్‌లో తెలంగాణ మంత్రి వివేక్ పాల్గొన్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ రగడ నెలకొంది. దుబ్బాక భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫొటో ఫ్లెక్సీలో పెట్టలేదంటూ ఆ పార్టీ శ్రేణులు అభ్యంతరం వ్యక్తం చేశాయి. నేతలు, కార్యకర్తలు నినాదాలతో నిరసన తెలిపారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు కూడా నినాదాలు చేస్తూ ఆందోళన దిగాయి. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పరస్పర నినాదాలతో కలెక్టరేట్ సమావేశ మందిరం హోరెత్తింది. మంత్రి వివేక్, కలెక్టర్ హైమావతి, పోలీసులు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

మరోవైపు ఉదయాన్నే చేరుకున్న రేషన్ లబ్ధిదారులకు స్నాక్స్, భోజన ఏర్పాట్లు చేయకపోవడంపై అధికారులపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకు వేదికపై కూర్చునేందుకు ముందస్తుగా కుర్చీ ఏర్పాటు చేయకపోవడాన్ని ఆయన తప్పుబట్టారు.

# సామాజిక ఐక్యతకు బ్రహ్మకుమారీల కృషి గొప్పది

- శాంతి స్థాపనలో పీఆర్ ప్రతినిధులు కీలకం
- పబ్లిక్ రిలేషన్స్ రాష్ట్ర సదస్సులో వక్తల పిలుపు

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా





హైదరాబాద్: సమాజంలోని వివిధ వర్గాల మధ్య ఐక్యత, విశ్వసనీయత పెరిగినప్పుడే శాంతిపూర్వకమైన అభివృద్ధి సాధ్యమవుతుందని వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక ఐక్యతను పెంచడానికి బ్రహ్మ కుమారీలు కుల మతాలకు అతీతంగా చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆదివారం బీబీనగర్ సమీపంలోని బ్రహ్మ కుమారీస్ సైలెన్స్ రిట్రీట్ సెంటర్లో పబ్లిక్ రిలేషన్స్ మీద రాష్ట్రస్థాయి సదస్సు జరిగింది. ?ఈ సదస్సులో తెలుగు రాష్ట్రాలు, జంట నగరాల నుంచి పీఆర్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్లోబల్ పబ్లిక్ రిలేషన్స్ ఫోరం, బ్రహ్మ కుమారిస్ సంయుక్త ఆధ్వర్యంలో " శాంతి, ఐక్యత, విశ్వసనీయత కోసం పబ్లిక్ రిలేషన్స్" అంశం మీద సెమినార్ నిర్వహించారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ ప్రపంచ దేశాల మధ్య, సమాజంలోని వర్గాల మధ్య, కుటుంబంలోని వ్యక్తుల మధ్య విశ్వసనీయత లోపించినప్పుడు అశాంతి ఏర్పడుతుందని, ఇలాంటి తరుణంలో ఆధ్యాత్మికత ద్వారా పాజిటివిటీని పెంచితే శాంతి, సామరస్యత నెలకొంటాయని అన్నారు.పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధుల్లో నైతికత, విశ్వసనీయత ఉన్నప్పుడు వృత్తి లో రాణించగలుగుతారని పాఠక్ చెప్పారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రపంచం మొత్తం వసుదైవ కుటుంబం అనే భావనతోనే పని చేస్తోందని, బ్రహ్మకుమారీలు కూడా ఇదే లక్ష్యంతో కృషి చేస్తుండటం అభినందనీయమని అన్నారు. సదస్సుకు నేతృత్వం వహించిన బ్రహ్మ కుమారిస్ మీడియా వింగ్ వైస్ చైర్ పర్సన్ బి. కె.సరళ మాట్లాడుతూ పీఆర్ ప్రతినిధులు వృత్తిలో ఆధ్యాత్మిక, నైతిక విలువలను జోడించినట్లయితే సమాజంలో ఐక్యత, సామరస్యత ప్రశాంతత వృద్ధి చెందుతాయని చెప్పారు. ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థల్లోని అన్ని విభాగాల మధ్య ప్రేమపూర్వక సంబంధాలను నెలకొల్పటంలో పబ్లిక్ రిలేషన్స్ ప్రతినిధులు కీలక పాత్ర పోషిస్తారని,వీరు వ్యక్తిగత స్థాయిలో శాంతిని కలిగి ఉన్నప్పుడే సంస్థలో కూడా శాంతిపూర్వకమైన అభివృద్ధిని చూడగలుగుతారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా రాజయోగ శిక్షణ ద్వారా బ్రహ్మకుమారీస్ ప్రత్యక్షంగా శాంతిని నెలకొల్పే సేవలు అందిస్తున్నారని, అందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పబ్లిక్ రిలేషన్స్ వాయిస్ సంపాదకుడు వై.బాబ్జి మాట్లాడుతూ టెక్నాలజీ, కృత్రిమ మేధ కారణంగా మానవ సంబంధాలు తగ్గిపోతున్న ప్రస్తుత తరుణంలో సమాజంలోని వ్యక్తుల్లో, వ్యవస్థల్లో శాంతిని పెంపొందించే బాధ్యత పీఆర్ ప్రతినిధుల పై ఉందన్నారు. బ్రహ్మకుమారీలు నేర్పే రాజయోగ ధ్యానం వృత్తిలో ఎదురయ్యే అన్ని రకాల సవాళ్లను పరిష్కరించే సమర్థతను పెంచుతుందని, ఆధ్యాత్మిక రంగంలో బ్రహ్మ కుమారీల సేవలు సాటిలేనివని చెప్పారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాజీ సభ్యుడు లక్ష్మణ్ మాట్లాడుతూ యుద్ధాలు జరుగుతున్న దేశాల్లో కూడా బ్రహ్మ కుమారీస్ శాంతిని పెంచే సేవలు అందిస్తున్నారని కొనియాడారు. నిరంతరం ఒత్తిడితో నిండిన మీడియా, పీఆర్ రంగంలోని వ్యక్తులకు బ్రహ్మకుమారీల శిక్షణ అద్భుతంగా సహాయపడుతుందని చెప్పారు. సమాజంలో సవాళ్లు, సంక్లిష్టతలు పెరుగుతున్న తరుణంలో శాంతి సామరస్యతలను కాపాడే కీలకమైన బాధ్యత పీఆర్ రంగంపై ఉందని బ్రహ్మ కుమారిస్ మీడియా వింగ్ చైర్మన్ రాజయోగి బి. కె. కరుణా భాయ్ మౌంట్ అబూ నుంచి ఆన్ లైన్ ద్వారా మాట్లాడారు. సైలెన్స్ రిట్రీట్ సెంటర్ డైరెక్టర్లు బి.కె. రాజకుమారీ ప్రాక్టికల్ ధ్యానం అనుభూతి చేయించగా, బి.కె. సునీత పీ.ఆర్.ఓలు పాజిటివిటీ లేదా పరమాత్మ రిలేషన్ ఆఫీసర్స్ గా భావించుకుంటే శాంతిని పెంపొందించగలరని సూచించారు. పీఆర్ రంగంలో అత్యుత్తమ సేవలకుగాను బ్రహ్మ కుమారీస్ అందించే గోల్డెన్ ట్రయాంగిల్ పురస్కారాలను అజిత్ పాఠక్, బాబ్జి అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందీ మిలాప్ చీఫ్ ఎడిటర్ ప్రకాష్ జైన్, పీఆర్ఎస్ఐ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గిరి, తెలంగాణ అఫ్ సెట్ ప్రింటర్స్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, అనింది త ముఖర్జీ, బి. కె. నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మంత్రి వివేక్ వెంకటస్వామి సన్మానం.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )



సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో . ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి సమక్షంలో భారీగా ఇతర రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆదర్శాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. సిద్ధిపేట జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో కొత్తగా చేరిన నాయకుల పాత్ర కీలకమని అన్నారు. రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని మంత్రి తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అన్ని విధాలా మద్దతుగా నిలబడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మంత్రివర్యులు పిలుపునిచ్చారు.

# కార్పొరేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 23



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్ల తో సమీక్ష సమావేశం మంగళవారం నాడు నిర్వహించారు.. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉన్న ఎడల వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఎక్కడైనా డ్రైనేజ్, రోడ్లు మంచినీటి సమస్య ఉన్న ఎడల నిత్యం ప్రజల్లో తిరిగి సమస్యలు తెలుసుకుని ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీష బాబురావు .. మహేశ్వరి శ్రీహరి , మందడి శ్రీనివాసరావు..మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ ,పగడాల బాబురావు మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లు అమ్ముకునే స్థాయి నుండి బంగారు గుడ్లు అమ్ముకునే స్థాయి కి ఎలా పోయావ్

- హుజురాబాద్ ప్రజలు ఈటల ను ఎప్పుడో మరచిపోయారు
- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జులై 23 హుజురాబాద్



ఈటల రాజేందర్ పెద్ద మోసగాడని టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్న కార్యకర్తలతో పాటు ను కూడా మోసం చేశాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తాడు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్ ది కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని, కెసిఆర్ పెట్టిన భిక్షతో పదవులు పొంది ఇప్పుడు కేసీఆర్ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈటలకు రాజకీయ బిక్ష పెట్టి 2 సార్లు మంత్రిగా చేసిన కేసీఆర్ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే అవుతుందని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నప్పుడు లేని బీసీల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కెసిఆర్ పార్టీ నుంచి బయటకు వెళ్లగొట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. కొడుకు బిడ్డ పేర్లు పక్కన రెడ్డి అని పెట్టుకున్న నీవు బీసీ ఎలా అయితావని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, ఎంపీపీలు రాణిసురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నురి సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, రాజేశ్వరరావు తక్కలపల్లి, సంగేమ్ ఐలయ్య, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, దృఢ సంకల్పం, వినయమే విద్యార్థుల ఉన్నతికి మూలం

- పూర్వ తానా అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్

జన సముద్రం న్యూస్ జూలై 22 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం






విద్యార్థులు జీవితంలో రాణించాలంటే విద్య, దృఢ సంకల్పం, వినయ, గురువుల పట్లవిధేయత గుణాలే మూలం అని తానా పూర్వ అధ్యక్షులు తాళ్లూరి జయ శేఖర్ అన్నారు భద్రాచలంలోని రాజుపేటలో మోడల్ స్కూల్ "ప్లే పార్క్" ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై అంతర్జాతీయంగా వస్తున్న శాస్త్ర సాంకేతిక రంగాలలోని మార్పులను సశాస్త్రీయంగా అధ్యయనం చేసి మానవాళి అభివృద్ధికి యువత కృషి చేయాలని ఏదైనా సాధించాలంటే దృఢ సంకల్పం అవసరమని దానికి క్రికెటర్ యశస్వి జైస్వాల్ ఎదిగిన తీరును స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఎదిగిన కొద్ది ఒదిగి ఉండే లక్షణమే సంపూర్ణ వికాసానికి దారితీస్తుందని అన్నారు తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ తాళ్లూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు సత్యం, ధర్మం, న్యాయం మార్గాలలో నడవాలని పిలుపునిచ్చారులి. ఈకార్యక్రమంలో తాళ్ళూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, కవి చిగురుమల్ల శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్ ఉషారాణి, దుమ్ముగూడెం ఎంఈఓ సున్నం సమ్మయ్య, శ్యామ్, ప్రభాకర్, లక్ష్మీ, లీలావతి, సిద్ధులు,మాధవరెడ్డి, అశోక్, లలితతో పాటు పాఠశాల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హౌసింగ్ బోర్డ్ విలువైన భూములను వేలం వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం .

జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జులై 23



కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్పల్లి హౌసింగ్ బోర్డు భూముల వేలంపై కె.పి.హెచ్. బి కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతీసారి కూకట్పల్లి హౌసింగ్ బోర్డులోని స్థలాలకు వేలం పాట నిర్వహిస్తూ భూములను అమ్ముకుంటున్నదని ఎద్దేవా చేశారు. 1400 ఎకరాలలో ఏర్పాటైన కూకట్పల్లి హౌసింగ్ బోర్డు స్థలంలో 10 శాతం భూమిని ప్రజల వినియోగార్థం కేటాయించటం జరిగిందని, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అటువంటి భూములను సైతం వేలం వేస్తున్నదని, మాస్టర్ ప్లాన్ లో 100 ఫీట్లు రోడ్డు ఉండగా, హౌసింగ్ బోర్డు అధికారులు మాత్రం తమ ప్లాన్ లో 40 ఫీట్లు రోడ్డు చూపిస్తూ మిగిలిన స్థలాన్ని వేలం వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు సుమారు వెయ్యి కోట్ల రూపాయల విలువైన భూములను వేలం వేసిందని, కానీ ఈ 18 నెలల్లో కూకట్పల్లి నియోజకవర్గానికి 18 పైసలు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హౌసింగ్ బోర్డు స్థలాలను వేలం వేయటం కాకుండా వాటిని పరిరక్షించి వాటిలో పార్కులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఉపయోగ పడేలా చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న రోజులలో సుమారు 5 వేల కోట్ల రూపాయల విలువైన హౌసింగ్ బోర్డు భూములను వేలం వేయనున్నదని, ఆ ప్రతిపాదనను వెనక్కి తీసుకొని ఆ భూములను ప్రజల అవసరం కోసం వినియోగిలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. అంతకు ముందు హౌసింగ్ బోర్డులోని విఘ్నేశ్వర ఆలయంకు ఆనుకుని పక్కనే వున్న హౌసింగ్ బోర్డు స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావు, సతీష్ అరోరా, కృష్ణారెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఆరు కాలం కష్టపడే రైతుకు సావే చరణ్యమా.!

జనసముద్రం న్యూస్ జులై 23







మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సంతులాల్ పోడు తండా గ్రామంలో ఏడుఏకరాలు మొక్కజొన్న వేసిన రైతు మొక్కజొన్న చనిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడే రైతుకు చావే శరణ్యమా!! బంగారం తాకట్టుపెట్టి డబ్బులు తెచ్చి పెట్టుబడి పెట్టి కౌలుకు వ్యవసాయం చేస్తే చివరికి పరిస్థితి చావే శరణ్యమైంది. గంధంపెల్లికి చెందిన రైతు నాయిని వెంకన్న మదీనా ట్రేడర్స్ మీరా ఫెర్టిలైజర్ షాపులో 14 ప్యాకెట్ల మొక్కజొన్నలు కొనడం జరిగింది.ఏడుపయనీరు ప్యాకెట్లు మిగిలిన ఏడు ప్యాకెట్లు వేరే కంపెనీ ఇచ్చి పంట దిగుబడి బాగొస్తుందని ఎకరానికి 40 క్వింటాలు పండుతాయి అని నమ్మవలికించారు. మాకు న్యాయం చేయకపోతే మా భార్య భర్తలు ఇద్దరం ఇదే పంట చేన్లో మందు తాగి చనిపోతామని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రైతు షాపులు అమ్మేవాళ్ళు ఇలా రైతులు మోసం చేయవద్దని మమ్మల్ని కాదు ఇంకెవరినైనా రైతులను మోసం చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నకిలీ విత్తనాల అమ్మిన షాప్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఒక పేద రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

# చౌడాపూర్ గ్రామంలో చిన్న పీర్ల పండుగ ఘనంగా జరుపుకుందాం రండి రారండి,మీ బి,వెంకటేష్

జనసముద్రం న్యూస్ జులై 22



చౌడాపూర్,కిచన్న పల్లి,మందిపాల్, వీరపూర్, గ్రామాలలో ఘనంగా లిచిన్న పీర్ల పండుగలి ఈ నెల లిజూలై 23 (బుధవారం) రోజులి మరియు లిజూలై 24 (గురువారం)లి రోజున 2.రోజుల పాటు జరుగును మధ్యాహ్నం తరువాత మూడు గ్రామాల పీర్లు పీర్ల మ్రి కాడ కలుసుకొని వైభవంగా జాతర జరగబోతున్నది. కావున చుట్టూ పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఈ పీర్ల పండుగ ఉత్సహాల్లో పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు ఈ పండుగ లిచౌడాపూర్, మందిపాల్, విరాపూర్లి గ్రామ పెద్దల సమక్షంలో తీసుకున్న నిర్ణయం మేరకు నిర్వహించబడుతుంది. అందువల్ల ప్రతి ఒక్కరూ ఈ పండుగలో పాల్గొని లివిజయవంతంగా, శాంతియుతంగా జరగగలుగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. బి,వెంకటేష్, ధన్యవాదాలు, చౌడాపూర్ గ్రామ పెద్దలు.ం

# తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు ముస్తాబవుతున్న పి.ఆర్.జి ఫంక్షన్ హాల్

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.23) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల కేంద్రంలో జులై 23,24 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాలకు విచ్చేయుచున్న ప్రతినిధులకు మరియు సమావేశాలకు ఆతిథ్యం ఇవ్వడానికి పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ ముస్తాబవుతున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ తెలియజేశారు.మంగళవారం రోజున బీబీనగర్ మండల కేంద్రంలో జరుగుచున్న రాష్ట్ర కమిటీ సమావేశాల ఏర్పాట్లను నాయకత్వంతో కలిసి నర్సింహ పరిశీలన చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా అనేక భూ పోరాటాలు నిర్వహించి,భూమిలేని పేదలకు వేలాద ఎకరాల భూములను పంచడం జరిగిందని అన్నారు.ఇప్పటికీ పేదలు ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నా వారికి పట్టాలు ఇవ్వాలని,పోరాటాలను నేటికీ కొనసాగిస్తుందని తెలియజేశారు.రాష్ట్రంలో 80 కేంద్రాలకు పైగా లక్షలాదిమంది గుడిసెలు వేసుకొని ఇంటి పట్టా కోసం ఎదురుచూస్తున్నారని,వారందరికీ పట్టాలు ఇవ్వాలని,ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరోవైపు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పట్టణ కేంద్రాల్లోని పేదలకు అమలు చేయాలని, ఉపాధికి నిధులు కేటాయించి, పథకానికి రక్షణ కల్పించాలనే ఉద్యమాలు కూడా కొనసాగిస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రంలో కూలీలు,పేదలు నివసిస్తున్న వాడల అభివృద్ధి చేయాలని, విద్య, వైద్యం కూడా ప్రభుత్వ రంగంలో అందించాలని, వ్యవసాయ కార్మిక సంఘం నిరంతరం పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు.బీబీనగర్ లో నిర్వహిస్తున్న రాష్ట్ర కమిటీ సమావేశాల్లో ప్రధానంగా ఉపాధి హామీ పథకం కేంద్రంలోని మోడీ ప్రభుత్వ వైఖరి,రాష్ట్రంలో మిగులు భూముల పంపకం,కనీస వేతనాలు జీవో అమలు కోసం తీసుకోబోవు పోరాటాల గురించి చర్చించి,రాష్ట్రవ్యాపిత ఉద్యమాలను చేపట్టేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు.ఈ సమావేశాలకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాష్ట్ర కమిటీ సభ్యులతోపాటు అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్,రైతు సంఘం మండల నాయకులు రేస్ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటాన్ని విజయవంతం చేయండి

- **ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యు ఎస్ పి సి ), మహబూబాబాద్ జిల్లా**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 23**



మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యు ఎస్ పి సి) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటం విజయవంతం చేయాలని యు ఎస్ పి సి మహబూబాబాద్ జిల్లా స్టీరింగ్ కమిటీ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సాయంత్రం టి పి టి ఎఫ్ జిల్లా కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యు ఎస్ పి సి నాయకులు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి, టిపీటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి సిద్ధోజు కవిత మాట్లాడుతూ ఈ నెల 24 న మండల తహసీల్దార్ ల ద్వారా ముఖ్యమంత్రి కి వినతి పత్రాలు సమర్పిస్తామని, ఆగస్టు 1న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు నిర్వహిస్తామని, ఆగస్టు 23న హైదరాబాద్ లో రాష్ట్రస్థాయి మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేసి, ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలని, నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జిఓ 2,3,9,10 లను రద్దు చేసి జిఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని,317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలోని పండిట్, పిఇటి పోస్టులను అప్ గ్రేడ్ చేసి వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలనే ఉత్తర్వులను ఉపసంహరించాలని, విద్యారంగంలో ఎన్ జి ఓ జోక్యాన్ని నివరించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో భాగస్వామ్య సంఘాల నాయకులు షేక్ యాకూబ్, బాలష్టి రమేష్ , తునికి దేవేందర్ రాజు , ఆరుద్ర వెంకటేశ్వర్లు , జి సంజీవ, తీగల రమేష్, ఎస్ రామలింగారెడ్డి, ఎం ప్రవీణ్ కుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులతో పేదల జీవితాల్లో సంతోషం నింపిన ప్రజాప్రభుత్వం..

- **ఎమ్మెల్యే డా మురళీ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జులై 23**





మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ.గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా, వారి మొరల్ని పెదవిపైకి తీసుకురాలేకపోయారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.. ఈ నెల 25 నుండి వచ్చే నెల 10 వరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని అన్నారు రేషన్ కార్డులు పంపిణీ చేసి, కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి నెలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం ఇవ్వడం భారతదేశ చరిత్రలో నే ఒక రికార్డు. ఇలా అతి తక్కువ కాలంలోనే పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేదల ప్రభుత్వంగా ప్రజాధారణ పొందింది అని అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మనం వెనకబడిపోయాము .. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టలేకపోతున్నారు అని కార్యకర్తలకు సూచించారు . కాంగ్రెస్ పార్టీ సంక్షేమాలను ఈ కరపత్రం ద్వారా గడప గడపకు చేరవేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు,మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. లబ్దిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

# లిటిల్ బడ్స్ హై స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండా దినోత్సవం

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.23) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండల కేంద్రంలో గల లిటిల్ బడ్స్ హై స్కూలు ఆధ్వర్యంలో మంగళవారం రోజున జాతీయ జెండా దినోత్సవం సందర్భంగా 150 అడుగుల జాతియ జెండాతో బీబీనగర్ గ్రామంలో పలు కాలనీలలో స్వతంత్ర సమరయోధుల వేషధారణలో ఉన్న విద్యార్థులు మరియు ఉపాద్యాయులు,పాఠశాల సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

# వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- **ఎమ్మెల్యే డా మురళీ నాయక్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి సముద్రం న్యూస్ జూలై 23**



మహబూబాబాద్ నియోజకవర్గ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎమ్మెల్యే డా భూక్యా మురళీ నాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని బోడగుట్టు తండా గ్రామంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే సూచించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

**జన సముద్రం న్యూస్ జూలై 22 బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం.**



భద్రాచలం నియోజకవర్గం. దుమ్ముగూడెం మండలం తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ . రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కళ్యాణ లక్ష్మి పథకం క్రింద పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళి చే సే తల్లిదండ్రులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఏర్పాటు చేసిన ఈ పథకం ద్వారా దుమ్ముగూడెం మండలం లో 12 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు రావడం జరిగింది. సంబంధితులకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ లచేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ, యువజనకాంగ్రెస్ నాయకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# నల్గొండ :మానవ అక్రమ రవాణా చేస్తూ వారితో వెట్టి చాకిరీ చేయిచుకుంటున్న ఏనిమిది మంది నిందితులను అరెస్టు చేసిన జిల్లా పోలీస్

**జన సముద్రం న్యూస్ జులై 23.నల్గొండ జిల్లా**






మానవ అక్రమ రవాణా చేస్తూ వారితో వెట్టి చాకిరి చేయిస్తే కఠిన చర్యలు తప్పవు. జిల్లా యస్.పి శరత్ చంద్ర పవర్. ఐపీఎస్ దేవరకొండ ఏ ఎస్ పి. మౌనిక ఆధ్వర్యంలో ఆపరేషన్ గత కొంత కాలంగా కృష్ణ నది పరివాహక ప్రాంతంలో కొందరు చేపల వ్యాపారం చేసే వ్యక్తులు అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి అనగా ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, బిహార్, ఒడిషా రాష్ట్రాల నుండి వ్యక్తులను రవాణా చేసుకొని వారితో వెట్టి చాకిరి చేయించుకుని ఎలాంటి జీతాలు ఇవ్వకుండా వాళ్లను భయానికి గురి చేస్తూ పని సమయ వేళలు పాటించకుండా ఆదిక మొత్తంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో వారితో చేపలు పట్టిస్తూ వెట్టి చాకిరి చేపించుకుంటున్న వ్యక్తుల చెరనుండి , దేవరకొండ సబ్ డివిజన్ పరిధి లో 32 కార్మికులు, 4గురు బాలకార్మికులు, మొత్తం 36 మంది వెట్టిచాకిరి బాధితులను జిల్లా పోలీసు,రెవెన్యూ,చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఇతర అధికారులు సమన్వయంతో బృందాలుగా ఏర్పడి నది పరిపాక ప్రాంతంలోని వ్యక్తులను గుర్తించి రెస్క్యూ చేసి వెట్టి చాకిరి చేయించుకుంటున్న నిందితులను అరెస్ట్ చేయడం జరిగినది. నిందితుల వివరాలు . 1) వడ్త్య జవాహర్ లాల్ తండ్రి రాములు, వయస్సు: 50 సం.లు, నివాసం : బనాలకుంట గ్రామం. పి.ఏ పల్లి మండల్ నల్గొండ జిల్లా. 2) రామవత్ రమేష్ తండ్రి లక్పతి , వయస్సు: 24 సం.లు,నివాసం : పాయ తండా గ్రామం. పి.ఏ పల్లి మండల్ నల్గొండ జిల్లా. 3) మైలపల్లి శివ తండ్రి దేవుడు, వయస్సు: 30 సం.లు, నివాసం : హెచ్ నంబర్. 4-45 వాడపాలెం గ్రామం, రాంబిల్లి మండల్, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 4) కారే సింహా చలం తండ్రి: సింహా చలం, వయస్సు: 39 సం.లు,నివాసం. బంగారమ్మపాలెం గ్రామం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్. 5) వంక విశాఖ. ఇషాక్ తండ్రి: మహంకాల్, వయస్సు: 26 సం.లు, నివాసం : అమలాపురం గ్రామం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 6) ఎరిపల్లి బాబుజీ. బావాజి తండ్రి: బంగారి, వయస్సు: 45 సం.లు, నివాసం : వైజాగ్ కాలనీ గ్రామం, నేరేడుగొమ్ము, నల్గొండ జిల్లా. 7) చాపల తాత రావు తండ్రి: సోమరాజు, వయస్సు: 38 సం.లు, నివాసం : వైజాగ్ కాలనీ గ్రామం, నేరేడుగొమ్ము, నల్గొండ జిల్లా, తెలంగాణ 8) చాపల బంగారి తండ్రి: బంగారి వయస్సు: 39 సం.లు, నివాసం : వైజాగ్ కాలనీ గ్రామం, నేరేడుగొమ్ము, నల్గొండ జిల్లా.

## నమోదైన కేసుల వివరాలు :

1. సీ.ఆర్.66/2025 యూ/స్ 143(4), 146 ఎస్ ఇ సీ..79 జేజే యాక్ట్ అఫ్ పి ఏ స్ నేరేడుగొమ్ము
2. సీ ఆ ర్.నంబర్.68/2025 యూ/స్ 146 బి ఎన్ ఎస్ ఎస్ ఇ సీ.18 అఫ్ బి ఎల్ ఎస్ ఏ అఫ్ పి ఎస్ నేరేడుగొమ్ము
3. సీ ఆర్.నంబర్.69/2025 యూ/స్ 146 బి ఎన్ ఎస్ ఎస్ ఇ సీ.75 జేజే యాక్ట్, ఎస్ ఇ సీ.18 బి ఎల్ ఎస్ ఏ అఫ్ పి ఎస్ నేరేడుగొమ్ము 4. సీ ఆర్.నంబర్.117/2025 యూ/స్ 146 బి ఎన్ ఎస్ ఎస్ ఇ సీ.18 అఫ్ బి ఎల్ ఎస్ ఏ అఫ్ పి ఎస్ గుడిపల్లి 5. సీ ఆర్.నంబర్.118/2025 యూ/స్ 146 బి ఎన్ ఎస్ ఎస్ ఇ సీ.75 జేజే యాక్ట్, ఎస్ ఇ సీ.18 అఫ్ బి ఎల్ ఎస్ ఏ పి ఎస్.గుడిపల్లి

## కేసు వివరాలు

పైన తెలిపిన నిందితులలో గుడిపల్లికి చెందిన జబ్బార్ జవహర్ లాల్, రమేశ్ మరియు శివలు వీరి ఏజెంట్లు అయిన రాజు,(హైద్రాబాద్) జగన్, (హైద్రాబాద్) లోకేశ్ (విజయవాడ)లకు ఒక వ్యక్తి కి 1500 చొప్పున కమిషన్ ఇచ్చి హైద్రాబాద్ విజయవాడ నుంచి వలస కార్మికులను నెలకు 15 వేల జీతం, రోజుకి 2 గంటల పని, ఉచిత ఆహారం మరియు మద్యం సరఫరా చేస్తాం అని మబ్య పెట్టి వారిని అక్కడ నుంచి దేవరకొండ లోని మల్లేపల్లి వరకు పంపుతారు.అక్కడ నుంచి నిందితులు వారి సెల్ ఫోన్ తమ అదినంలో పెట్టుకొని వారిని రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాల పైన నేరేడు గుమ్ము పోలీస్ స్టేషన్ పరిధిలోని బాణాలకుంట,వైజాగ్ కాలనీ కి తరలించి వారితో అక్కడ తెల్లవారు జామునా నదిలోకి చేపలు పట్టుటకు పంపేవారు.అలాగే చేపల వలలు లాగుటకు ఉపయోగించుకునేవారు.వీరికి రోజుకు రెండు పూటలా మాత్రమే ఆహారం అందిచేవారు.వీరికి పని బారం ఎక్కువ అయితుంది మేము చేసిన పనికి డబ్బులు ఇవ్వవలసిందిగా కోరగా డబ్బులు ఇవ్వకుండా వీరిని హింసిస్తూ వాతలు పెట్టేవారు.ఇదే విదంగా నిందితులు అయిన ఇషాక్ మరియు సింహాచలం వారి ఏజెంట్ అయిన వెంకన్న (విజయవాడ) (5000 ఒక్కరికీ కమిషన్) కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేసేవారు. పైన తెలిపిన ఏజెంట్లు అయిన రాజు,జగన్,లోకేశ్,వెంకన్నలు కొరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగింది త్వరలో అదుపులోకి తీసుకొనీ పూర్తి వివరాలు తెలపడం జరుగుతుంది.ఈ సందర్భంగా జిల్లా యస్.పి మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులను అక్రమ రవాణా చేసి వారిని బెదిరించి లేదా గాయపరిచి వారితో ఎలాంటి వేతనాలు ఇవ్వకుండా సమయవేళలు పాటించకుండా పనులు చేయించిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ గారు హెచ్చరించారు. ఎవరైనా బాల బాలికలను పనిలో పెట్టుకున్న చిన్న పిల్లలతో వెట్టి చాకిరీ చేయించుకున్న చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్1098, ఉమెన్స్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ కేర్ వారికి సమాచారం ఇవ్వాలి అని ఎస్పీ. కోరినారు. ఇట్టి ఆపరేషన్ ను దేవరకొండ ఎ ఎస్పి మౌనిక పర్యవేక్షణలో డిండి, కొండమల్లేపల్లి సిఐ లు మరియు గుడిపల్లి, నేరేడు గుమ్ము , గుర్రంపోడ్ ఎస్సై గార్లు రెవెన్యూ, చైల్డ్ కేర్,చైల్డ్ లైన్ ,సీ డబ్లు సీ బృందం మరియు నేరేడుగొమ్ము పోలీసు స్టేషన్ సిబ్బంది పి.మహేశ్, ఆర్.రాజు, వి.పి.ఓ ప్రశాంత్, వై.నరేందర్ రెడ్డి తదితరులు జిల్లా ఎస్పీ గారు అభినందించడం జరిగింది.

# చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం

- **పుట్టపర్తి మున్సిపాలిటీలో నిర్వహించిన ఇంటింటి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.**

**పుట్టపర్తి, జన సముద్రం న్యూస్, జూలై 23:-**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్రంలో సుపరిపాలన సాధ్యమని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బడే నాయక్ తండా,గోనె నాయక్ తండా లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు.గత ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను 90 శాతం తూచా తప్పకుండా అమలు చేశామని పేర్కొన్నారు.ఇంకా అర్హులైన వారు ఉంటే ఈ ఇంటింటికి కార్యక్రమంలో వారిని గుర్తించి ప్రభుత్వం నుంచి సంక్షేమ



పథకాలను అమలు చేస్తామని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గతంలో పేదలకు ఇస్తున్న 3000 పెన్షన్ 4000 కు పెంచామని తెలిపారు. అదేవిధంగా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం ద్వారా 15000 తల్లి ఖాతాలో మంజూరు చేస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఏటా మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించినట్లు తెలిపారు.ఇవే కాకుండా రాష్ట్రంలో ప్రధానంగా పోలవరం,అమరావతి రాజధాని నిర్మాణ పనులు చేపట్టి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో పుట్టపర్తి



నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్ 1 గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు.బడే నాయక్ తండ,గోనె నాయక్ తండాలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేశారు.ఎమ్మెల్యే తో పాటు పుట్టపర్తి మున్సిపాలిటీ కి చెందిన పట్టణ టిడిపి కన్వీనర్ బోయ రామాంజనేయులు టిడిపి సీనియర్ నాయకులు సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి టిడిపి కౌన్సిలర్లు స్థానిక కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో జిల్లాల సరిహద్దుల మార్పులు చేర్పుల కోసం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు.

- **మండలాలు గ్రామాల సరిహద్దుల మార్పులు చేర్పులు.**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 23.**

ఏపీలో జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దుల పేర్ల మార్పులు చేర్పుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిపై అధ్యయనం చేసేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో సభ్యులుగా ఏడుగురు మంత్రులను నియమించింది. వీరిలో అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, వంగలపూడి అనిత, బీసీ జనార్దన్ రెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ ఉన్నారు. దీనికి కన్వీనర్గా రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన



కార్యదర్శి వ్యవహరిస్తారని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ ఉపసంఘంలోని మంత్రులు పరిపాలనా సౌలభ్యం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేయాలని తెలిపింది. జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల సరిహద్దుల మధ్య దూరాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, సరిహద్దులు నిర్ణయించే ముందు స్థానిక ప్రాంతం చారిత్రక, సాంస్కృతిక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకోవాలని మంత్రివర్గ ఉపసంఘానికి ప్రభుత్వం సూచించింది. సామాజిక, ఆర్థిక, అభివృద్ధి కోసం అంతరాలు లేని విధంగా ప్రాంతాలను నిర్దేశించాలని, జనాభా సంఖ్య, భౌగోళిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని సరిహద్దులు నిర్ణయించాలని ఆదేశించింది. సరిహద్దులు, పేర్లపై ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని దిశానిర్దేశం చేసింది. ఈ మేరకు తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ, సీసీఎల్ఏకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# దుర్గం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- **దిగ్విజయం చేసిన ఫౌండర్ దుర్గం మోహన్, జనసేన పార్టీ నాయకులు**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 22 జన సముద్రం న్యూస్**

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం చెన్నరాజుపోడు నివాసి జనసేన పార్టీ ఎన్నారై నాయకులు దుర్గం ఫౌండేషన్ వ్యవస్థాపకులు దుర్గం మోహన్ ఆధ్వర్యంలో తిరుపతిలోని రుయా హాస్పిటల్ వద్ద సుమారు 300 మంది నిరుపేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.





ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రుయా హాస్పిటల్ చైర్మన్ బండ్ల లక్ష్మీపతి హాజరయ్యారు.ఈ అన్నదాన కార్యక్రమంలో దుర్గం ఫౌండేషన్ దుర్గం మోహన్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా మంగళవారం తిరుపతిలోని రుయా హాస్పిటల్ వద్ద నిరుపేద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలియజేస్తూ అలాగే నా అభిమాన నాయకుడు నా నాయకుడు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం వర్యులు పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమా విజయవంతంగా ప్రదర్శింపజేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి లాభాలు చేకూర్చే విధంగా నడుచుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ముద్ద పోలు సభాపతి, వరికూటి నాగరాజు, మర్రి రెడ్డి ప్రసాద్, దాసరి వీరేంద్ర, మాదాసు శివ, జనసేన పార్టీ అభిమానులు పాల్గొన్నారు

# ప్రశ్న మీది.. గొంతు నాది

- **పార్లమెంట్లో ప్రస్తావించాల్సిన ప్రశ్నలను విద్యార్థులు, ప్రజల నుంచి ఆహ్వానించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్..**
- **వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జూలై 23**

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడమే



లక్ష్యంగా పనిచేస్తున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పరిష్కరించాల్సిన సమస్యలను లోక్ సభలో ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులు, ప్రజల నుంచి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానించారు. విద్యార్థులు, ప్రజల నుంచి వచ్చిన వాటిలో ఉత్తమమైన కొన్ని ప్రశ్నలను ఎంపిక చేసి, వాటిని ప్రజల తరపున ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్లో ప్రస్తావిస్తారు. ప్రశ్నలు పంపించే కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గంలోని విద్యార్థులతో పాటు ప్రజలు భాగస్వాములు కావాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజలు "మీ ఎంపీ పార్లమెంట్లో ఏ ప్రశ్న అడగాలి?".. అని పంపే ప్రశ్నల్లో ఎంపికైన వాటిని ఎంపీ పార్లమెంట్లో అడుగుతారు. అంతేకాకుండా, ఎంపికైన ప్రశ్నలు రాసిన వారిని పార్లమెంట్కి ఆహ్వానించి, ఒక రోజు పాటు విజిటర్స్ గ్యాలరీలో కూర్చునే అవకాశం కల్పిస్తారు. మరి ఇంకెందుకు ఆలస్యం మీ ప్రశ్నలను నేరుగా 9618194377, 9885519299 నంబర్లకు వాట్సప్ ద్వారా పంపగలరు.

# ఖాజీపేట అడవుల్లోకి చొరబడుతున్న ముగ్గురు అరెస్టు

- **పిడిలేని గొడ్డళ్లు, రంపాలు, వంట సామగ్రి స్వాధీనం**
- **వారు ఉపయోగించిన కారు సీజ్**

**అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జూలై 22 జనసముద్రం న్యూస్**




కడప జిల్లా ఖాజీపేట అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్న ముగ్గురు వ్యక్తులను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి పిడిలేని మూడు గొడ్డళ్లు, మూడు రంపాలు, వంట సామగ్రితో పాటు ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ఎస్ఐ ఎం. మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం పొద్దుటూరు రేంజ్ లోని ఖాజీపేట సెక్షన్ మీదుగా కన్నెలవాగు చేరుకున్నారు. అక్కడ ఒక కారులో నుంచి కొంతమంది వ్యక్తులు దిగుతుండగా, వారిని టాస్క్ ఫోర్స్ పోలీసులు చుట్టూ ముట్టే సమయంలో వారు పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిని వెంబడించి ముగ్గురుని పట్టుకున్నారు. వారిని తమిళనాడుకు చెందిన వారుగా గుర్తించారు. వారి కారులో పిడిలేని మూడు గొడ్డళ్లు, మూడు రంపాలు, మూడు బ్యాగులు, వంట చేసుకునే సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో డీఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, ఏసీఎఫ్ జె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 22**



బర్రింకలపాడు బుట్టాయిగూడెం పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంబర్రింకలపాడులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సీఎం సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పంపిణీ చేశారు. బుట్టాయిగూడెం మండలం లక్ష్మదుగూడెం గ్రామానికి చెందిన రావూరి శ్రీనివాస్, వెలుగుల గంగభవాని, రాజానగరం కు చెందిన ఉప్పల రామతులసి లకు మొత్తం ?1,55,500/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, (సీఎం రిలీఫ్ ఫండ్) ద్వారా పేద కుటుంబాలకు అత్యవసర సమయంలో మెరుగైన వైద్య సేవలు అందుతాయి. రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకువెళ్తున్నాం" అని తెలిపారు.

## గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యచరణ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలూరు రైల్వే స్టేషన్ లో ఒరిస్సా ప్రాంతం నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లి ప్రతి రైలు లో ఏలూరు జిల్లా పోలీసులు, ఈగల్ డిపార్ట్మెంట్, ఆర్ పి ఎఫ్ , జి ఆర్ పి మరియు డాగ్ స్క్వాడ్ సంయుక్తంగా కలిసి తనిఖీలు నిర్వహించిన సిబ్బంది

**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి జులై 23 ఏలూరు**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐ పీ ఎస్ వారి దిశానిర్దేశంలో, ఈగల్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఐ పీ ఎస్ వారి ఆదేశాలపై గంజాయి అక్రమ రవాణా నివారణ కొరకు ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐ పి ఎస్ వారి ఆదేశాల



మేరకు, ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఒరిస్సా వైపు నుంచి వస్తున్న రైళ్లలో ప్రత్యేక తనిఖీలను ఏలూరు జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించినారు.ఈ తనిఖీలను ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర , డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది ఈ తనిఖీల్లో ఏలూరు 2 టౌన్ ఎస్ఐ లక్ష్మణారాయణ ఏలూరు ఆర్పీఎఫ్ జీఆర్పీ , ఈగల్ టీం ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్ , హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర డాగ్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది పాల్గొని తనిఖీలు నిర్వహించారు.

# మంద శ్రీనివాసులు మృతదేహానికి నివాళులర్పించిన మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

- **మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ ద్వారా20000 దహన సంస్కారాలకు వితరణ**

**లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ జూలై 23**





లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం కొత్త హరిజనవాడకు చెందిన మందా శ్రీనివాసులు (55) గత సంవత్సర కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్నాడు సోమవారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచాడు టిడిపి కార్యకర్త వట్టికాళ్ల వెంకటరమణ ద్వారా విషయం తెలుసుకొని ఆయన భౌతికాయానికి ఘనంగా నివాళులర్పించి దహన సంస్కారాల కోసం ఆయన కుమారునికి మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ద్వారా 20 వేల రూపాయలు ఇచ్చి ఆ కుటుంబాన్ని పరామర్శించి మీకు మేమున్నామని ధైర్యం ఇచ్చాడు హరిజనవాడ ప్రజలు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి ఆయన సోదరులు లక్ష్మీప్రసాద్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు మా ఊరి నీరు నందు ఫ్లోరైడ్ శాతం ఎక్కువ ఉండటం వలన దాదాపు పది మందికి ఎముకలు విరగడం , కిడ్నీ వ్యాధుల తో బాధపడుతూ పనికి కూడా వెళ్లలేని స్థితిలో ఉన్నారని తెలియజేశారు మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి స్పందిస్తూ హరిజనవాడకు, నెహ్రూ నగర్ కు కలిపి ప్యూరిఫైడ్ వాటర్ మిషను కచ్చితంగా అందుబాటులోకి తెస్తామని ఊరి ప్రజలకు హామీ ఇచ్చాడు యనమల మదన్మోహన్ ఈ ఊరికి బోర్ వెయ్యాలని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు బోర్ కూడా వేయిస్తామని ఊరి ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్, ముమ్మిరెడ్డి బాబుల్ రెడ్డి, కావలి ఆంజనేయులు, గురుస్వామి సోడి వెంకటేశ్వర్లు, సూరం వివేకానంద రెడ్డి, టీచర్ రామచంద్ర, భాస్కర్ రాజు, రామరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు,గంటా వెంకటకృష్ణ,ఆంజనేయులు, జానకిడు నాగసాయి, జానకి డు బాలు, తదితరులు పాల్గొన్నారు

# మద్దిరేవుల పంచాయతీలో చెత్త సేకరణ పై ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ రాధమ్మ

- ప్రభుత్వం 15 ఫైనాన్స్, నిధులు విడుదల, గ్రీన్ అంబాసిడర్ ల జీతాల విషయం పై డిపిఓ రాధమ్మ దృష్టికి తీసుకువచ్చిన సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ
- మూడు చక్రాల చెత్త సేకరణ సైకిల్ వాహనాన్ని టీవీఎస్ తో అనుసంధానం చేయడం ద్వారా సంతోషం వ్యక్తంచేసి సెక్రెటరీ నీ అభినందించిన డీపీఓ రాధమ్మ

**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ జూలై 23**



అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలంలోని మద్దిరేవుల గ్రామ పంచాయతీలో జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ మంగళవారం ఉదయం చెత్త సేకరణపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలోని ఈడీగపల్లె, అప్పలరాజుపల్లె, జిఎంఆర్ కాలనీ లలో గ్రీన్ అంబాసిడర్లు ద్వారా చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. మీ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గ్రీన్ అంబాసిడర్లు వాహనంతో చెత్త సేకరణకు ఉదయం 6 గంటలకు వస్తున్నారా అని వారిని అడిగారు. పంచాయతీలో పారిశుధ్యం పై దృష్టి సారించాలని, త్రాగునీటి సరఫరా సక్రమంగా జరుగుతున్నాడా లేదా అని గ్రామస్తులను ఆమె అడిగారు. వర్షాకాలం కావడం వల్ల బ్లీచింగ్ పౌడర్ గుంతలలో, చేతబావులదగ్గర, బోరింగ్ కుళాయిల దగ్గర చళ్ళలని సిబ్బందికి సూచించారు. చెత్త సేకరణలో భాగంగా ప్రయోగాత్మకంగా ఉపయోగిస్తున్న వాహనాన్ని ఆమె పరిశీలించారు. గతంలో పాత మూడు చక్రాలకు ఉన్న చెత్త సేకరణ ట్రాలీని టీవీఎస్ ద్విచక్ర వాహనంతో అనుసంధానించి అతి తక్కువ ఖర్చుతో చెత్త సేకరణ వాహనం రూపొందించినట్లు పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారికి వివరించారు. కొత్తగా మాడిఫైడ్ బైకు లు వచ్చాయని వాటి విలువ లక్ష రూపాయలు అని వాటిని కొనుగోలు చేసేందుకు గ్రామ పంచాయతీ నిధులు వెచ్చించేందుకు నిధులు చాలడం లేదని దీనితో నిర్వహణ అతి సులువుగా ఉండే విధంగా కొత్త వాహనం సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ సహకారంతో రూపొందించామని దీని ద్వారా టివిఎస్ ద్విచక్ర వాహనం అవసరమైనప్పుడు ట్రాలీ ని తొలగించి సాధారణంగా వాడుకోవచ్చని చెత్త సేకరణకు రెండు విధాల వాడుకోవచ్చని పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి వివరించారు. పంచాయతీ కార్యదర్శి రూపొందించిన చెత్త సేకరణ వాహనం పరిశీలించిన డీపీవో రాధమ్మ పంచాయతీ కార్యదర్శి రజనీష్ రెడ్డి నీ అభినందించారు. అనంతరం మద్దిరేవుల గ్రామం చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించి, సంతృప్తి వ్యక%శీ% చేశారు. డంపింగ్ యార్డ్ లో నీటి సౌకర్యం ఉన్నందున ఆవరణలో మొక్కలను నాటి పెంచాలన్నారు. మండలంలో మద్దిరేవుల గ్రామ పంచాయతీ ఆదర్శ పంచాయతీ గా తీర్చిదిద్దాలని వారికి సూచించారు. ఇకపై మండల తాసిల్దారు ఎంపీడీవో పర్యవేక్షణలో చెత్త సేకరణ పై పర్యవేక్షిస్తారని అన్నారు. సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ 8 నెలల నుంచి 15 ఫైనాన్స్ నిధులు విడుదల, గ్రీన్ అంబాసిటర్ల జీతాల జాప్యం విషయంపై డిపిఓ రాధమ్మ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెలతానని వారికి తెలిపారు. గ్రామంలో ఇంటి పన్ను, కులాయి పన్ను లను వసూలు చేస్తున్నారా లేదా అని ఇన్చార్జి ఎంపీడీవో ఉషారాణి నీ ఆమె అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో ఉషారాణి సమాధాన మిస్తూ గతంలో సర్పంచి లే పన్నులు కట్టేవారని ఇకపై గ్రామంలో సెక్రటరీల ద్వారా పన్నులు వసూలు చేసి గ్రామ పంచాయతీకి చెల్లించేలా చూస్తామన్నారు. .గ్రామస్థులు అడ్వకేట్ వంశీకృష్ణ, రాధాకృష్ణ , పంచాయతీ కార్యదర్శులు వేణుగోపాల్, సిరిబాబు తో పాటు గ్రీన్ అంబాసిడర్లు నాగేశ్వర చంద్రయ్య వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# జై చంద్ర రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి సోదరుడు

**లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ జూలై 23**



లక్కిరెడ్డి పల్లి మండలం లోని అప్ప కొండయ్య గారి గ్రామం, గంగన పల్లి కి చెందిన టీడీపీ కార్యకర్త జయచంద్రారెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" అక్కడికి వెళ్ళి ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు......వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు..... ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య యాదవ్, కావలి ఆంజనేయులు , చింతకుంటపల్లి బాబు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.....

# ప్రమాదకరంగా మారిన శిబ్యాల బ్రిడ్జి

- తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న వాహనదారులు..
- జిల్లా ఉన్నతాధికారుల స్పందించి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**రాయచోటి జనసముద్రం న్యూస్ జూలై 23**

రాయచోటి నియోజకవర్గంలోని సిబ్యాల సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల భాస్కర్ తన పార్టీ కార్యకర్తలతో బ్రిడ్జి వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ..రాయచోటి నుండి సుండుపల్లి,పింఛా,రాయవరం వంటి ప్రాంతాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఈ బ్రిడ్జ్ ద్వారా ప్రయాణం సాగిస్తున్నారని బ్రిడ్జి శిధిలావస్థ కారణంగా వాహనాలు ప్రయాణించే వారు తమ ప్రాణాలను అరచేతులో పెట్టుకొని ప్రయాణిస్తున్నారని వెంటనే ప్రభుత్వం ఇప్పటికైనా ఈ బ్రిడ్జి పైన దృష్టి పెట్టి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి రాబోయే రోజుల్లో ఎటువంటి ప్రమాదాలు జరగాకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు సల్మాన్ ,మన్సూర్ అలీ ఖాన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ,ఏలూరు . బి.శ్రీలత , అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ , ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు . కె.వి.ఎన్.ప్రభు కుమార్ , మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్, ఏలూరు జిల్లా , ఏలూరు ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు

**జన సముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి జులై23**



చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో ఏపీ ఎస్ జి.పాండు రంగారావు ఆధ్వర్యం లో , భీమడోలు సి.ఐ.ఆర్ సత్యవతి , ఇస్తఫ్ ఎస్.ఐ.ఆరిఫ్ , చింతలపూడి అధికారులు మరియు వారి సిబ్బంది ఎక్సైజ్ నేరములు కొరకు దాడులు నిర్వహించగా వడిత్యా వేంకటేశ్వర రావు కు సంబంధించిన (100) లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి అతని వద్ద నుండి (50) లీటర్ల నాటు సారాయిను స్వాధీన పరచుకొని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది మరియు అతను నాటు సారాయి సరఫరా చేసిన వ్యక్తి ఒక టీవిస్ మోపెడ్ పై పాత చింతలపూడి గ్రామము నకు నక్కా మోహన్ రావు అను వ్యక్తి ను స్వాధీన పరచుకొని , సదరు వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్. ఐ. అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారని సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!



# ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొందాం

- పార్టీ అండగా ఉంటుంది .
- రమేష్ రెడ్డిని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి, ఆకేపాటి అమర్నాథరెడ్డి , సురేష్ బాబు , సుగువాసి బాలసుబ్రమణ్యం లు

**లక్కిరెడ్డిపల్లె . జనసముద్రం న్యూస్ జులై 23.**



ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కలిసికట్టుగా, ధైర్యంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని , వైయస్సార్సీపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి,అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి , కడప మేయర్ సురేష్ బాబు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, వైఎస్ఆర్సిపి నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని రమేష్ కుమార్ రెడ్డి నివాసంలో రమేష్ కుమార్ రెడ్డిని పరామర్శించి అక్రమ కేసులపై ధైర్యంగా ఎదుర్కొందామని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ గొంతు నొక్కే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తోందని , ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేయాలని ప్రయత్నిస్తోందని , ప్రజల పక్షాన నిలబడడానికి ఎన్ని కేసులైన పెట్టించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని , ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదని వారు హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాది పూర్తి అయినా సూపర్ సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మళ్ళించడానికి రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి నాయకులు పైన ,కార్యకర్తల పైన, సోషల్ మీడియా కార్యకర్తల పైన అక్రమ కేసులు పెడుతూ దాడులకు పాల్పడుతున్నారనీ అన్నారు. రాష్ట్రంలో ప్రజా పరిపాలన మరిచి రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందనీ , ప్రజల అన్ని గమనిస్తూనే ఉన్నారని కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల వ్యవసాయ శాఖ సలహా మండలి మాజీ చైర్మన్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, పంచాయితీ రాజ్ వింగ్ స్టేట్ సెక్రటరీ గాలివిటీ వీరనాగిరెడ్డి, రాజంపేట అసెంబ్లీ పబ్లిసిటీ వింగ్ మాదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలాడి ప్రభాకర్ రెడ్డి,మాన్యం సంతోష్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి,మాజీ ఎంపీపీ లు అంబాబత్తిన రెడ్డయ్య, తిమ్మిరెడ్డి ఉమాపతి రెడ్డి, ఉప మండల అధ్యక్షులు సమరసింహారెడ్డి, లు రమేష్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని రామపురం, లక్కిరెడ్డిపల్లె ,గాలివీడు ,సంబేపల్లి, చిన్నమండెం,రాయచోటి మండలాలకు చెందిన పలువురు సర్పంచులు ,ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకులు ,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ను సస్య శ్యామలం చేసే దిశ గా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ...

- నాలుగు జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా హెచ్ ఎన్ ఎస్ ఎస్
- కూటమి ప్రభుత్వం ఏడాది లోనే హంద్రీనీవా ఫేజ్1, ఫేజ్ 2 కి రూ.3873 కోట్లు ఖర్చు
- రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



**రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై 23**

రాయలసీమ ను సస్య శ్యామలం చేసే దిశ గా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్ట్ ను 1996 మార్చి 11 న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారన్నారు. రాయలసీమను సస్యశ్యామలం చేసే విధంగా నాలుగు జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా ఈ ప్రాజెక్ట్ ను ఫేజ్ 1, ఫేజ్ 2 గా రూపొంది అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ను నడిపిస్తున్నాడని తెలియజేశారు

# వేలాది మంది వాహనదారుల సమస్యలను... ఏపీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే

**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.23.**





గుడివాడ ఆటోమొబైల్ రంగ ఖ్యాతిని మరింత పెంపొందిస్తాను:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ట్రాన్స్ పోర్ట్ వాహనదారుల ఏ.టి.ఎస్ సమస్య.. పరిష్కారానికి ఎమ్మెల్యే రాము కృషి వేలాది మంది వాహనదారుల సమస్యలను... ఏపీ ట్రాన్స పోర్ట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపిన జేఏసీ నాయకులు... దశాబ్దాల చరిత్ర కలిగిన గుడివాడ ఆటోమొబైల్ రంగ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ ఆటోమొబైల్ రంగా ఖ్యాతిని ఎట్టి పరిస్థితిలో తగ్గనివ్వనని ఆయన స్పష్టం చేశారు. ఎ. టి. ఎస్.విధానం వల్ల గుడివాడలోని వేలాది వాహనా దారులకు కలిగే ఇబ్బందులు మరియు నష్టాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... జేఏసీ నాయకులతో కలిసి ఏపీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా దృష్టికి మంగళవారం సాయంత్రం తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులతో కలిసి విజయవాడలోని ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యే రాము వినతి పత్రాన్ని కమిషనర్ కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాముకు గుడివాడ ట్రాన్స్పోర్ట్ వాహన దారుల జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడారు.... ఏ.టి.ఎస్ సెంటర్ ను జిల్లాకు ఒక మూలగా ఏర్పాటు చేయడం వల్ల కలిగే నష్టాలను కమిషనర్ కు వివరించామన్నారు. వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకున్న కమిషనర్ సిన్హా కానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. 60 ఏళ్లుగా గుడివాడ ఆర్టీవో కార్యాలయం వాహనదారులకు సేవలు అందిస్తుందని, ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడ తర్వాత అంత పెద్ద ఆటోమొబైల్ రంగం గుడివాడలో ఉండడం విశేషం అని ఆయన అన్నారు. ప్రస్తుతం ఏటిఎస్ సెంటర్ ను జిల్లాకు ఒక మూలగ పెట్టడం వల్ల వేలాది మంది వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ఆయన చెప్పారు. ఆటో , ట్రాక్టర్, టాక్సీ లాంటి వాహనాలు బ్రేక్ చేయించుకోవడానికి 90 కిలోమీటర్ల దూరం వెళ్లడం వల్ల కలుగుతున్న వ్యయ ప్రయాసలను అధికారులకు వివరించామన్నారు. తాను ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని, జిల్లాలోని అత్యధిక మంది వాహనదారులకు కలిగే ప్రయోజనాలకు ప్రాధాన్యత నిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము అన్నారు. అధికారులు కూడా స్పందించి జిల్లాలోని అత్యధిక మంది వాహనదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా వాహనదారుల సమస్యలను గుర్తించి స్పందించిన ఎమ్మెల్యే రాముకు గుడివాడ ట్రాన్స్ పోర్ట్ వాహనదారుల జేఏసీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తాము ఎన్ని పోరాటాలు చేసిన, అనుకున్న లక్ష్యాలు సాధించలేకపోయామని, ఎమ్మెల్యే రాము చొరవతో సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి చెరువ కావడం సంతోషకరమని జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గుడివాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడుసుమిల్లి శ్రీనివాస్, జేఏసీ నాయకులు గుత్తా చంటి, గోళ్ళ శివ, ప్రసాద్, ఆవుల రఘు, అడ్డాల నాని,మణికంఠ ,టాక్సీ ఓనర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెదబాబు, దుర్గారావు, వ్యాన్ స్టాండ్ ప్రెసిడెంట్ గోపాలరావు,మెరుగుమల రాము, ప్రసాద్ మరియు రవాణా వాహన యజమానులు తదితర వాహనదారులు ఎమ్మెల్యే రాముతో కలిసి ట్రాన్స్ పోర్టు కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా వీరవరపు నివాస్ నియామకం

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, జూలై 22,**



భారతీయ జనతా పార్టీ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొయ్యలగూడెం గ్రామానికి చెందిన వీరవరపు నివాస్ నియమితులైనట్లు నివాస్ ఒక ప్రకటనలో తెలిపారు దశాబ్ద కాలానికి పైగా పార్టీకి అంకిత భావంతో పనిచేస్తున్న తనను గుర్తించిన జిల్లా పార్టీ జిల్లాలోని అత్యంత కీలకమైన జిల్లా ప్రధాన కార్యదర్శి పదవి ని తనకు అందించడం ఎంతో సంతోషంగా ఉందని రెట్టించిన ఉత్సాహంతో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నివాస్ పేర్కొన్నారు వారసత్వ రాజకీయాలకు తావు లేకుండా డబ్బుకు ప్రాధాన్యత లేకుండా బడుగు బలహీన వర్గాలను గుర్తించి బాధ్యతలు పదవులు అప్పగించే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని ఆయన గుర్తు చేశారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు తనను గుర్తించి పదవి రావడానికి కృషిచేసిన పార్టీ పెద్దలకు తాను కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు ఇప్పటికే జిల్లా రాష్ట్ర బాధ్యతలలో ఉన్న పలువురు పెద్దలను స్వయంగా కలుసుకొని ధన్యవాదాలు తెలిపినట్లు నివాస్ తెలియజేశారు కాగా పలువురు కూటమి నాయకులు శ్రేయోభిలాషులు బిజెపి నాయకులు తనకు శుభాకాంక్షలు తెలియజేశారని నివాస్ తెలిపారు మెట్ట ప్రాంతంలోని భారతీయ జనతా పార్టీ మరింత బలపడేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు త్వరలోనే రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మరియు రాష్ట్ర నాయకులను కలవనున్నట్లు నివాస్ పేర్కొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం ప్రజల కోసం

బుధవారం ,జూలై 23 .2025

# పెండింగ్ ఫీజురీయంబర్స్ మెంట్స్ & స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి.

- రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వద్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులతో భారీ ర్యాలీ.
- ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటీ.

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న 8158 కోట్లు స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని షాద్ నగర్ ముఖ్య కడలిలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేయటం జరిగింది. సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వద్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయి ప్రభుత్వాలు అన్నారు.విద్యార్థులకుబకాయిలువిడుదలచేయకపోవడంతో తమ పై చదువుల కోసం సర్టిఫికేట్స్ కోసం కళాశాల యాజమాన్యాల దగ్గరికి వెళితే ఫీజులు కడితే తప్ప సర్టిఫికెట్స్ ఇవ్వలేము అంటున్న పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన విద్యార్థులకు ఇవ్వాల్సిన 8158 కోట్ల రూపాయల స్కాలర్ షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ ఇప్పటికీ ఎలాంటిప్రకటనచేయకపోవడం సిగ్గుచెట్టు అన్నారు. ఒక పక్క కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం విడుదల చేయకపోతే క్లాసులు నడపాకుండా తరగతుల బహిష్కరిస్తున్న దుస్థితి నెలకొన్నది. దీని ద్వారా విద్యార్థులు తమ క్లాసులు నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్న విద్యా వ్యవస్థ పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు అన్నారు.

ఒక పక్క తల్లి దండ్రులు ఫీజులు కట్టలేక ప్రభుత్వం స్కాలర్ షిప్స్ విడుదల చేయక విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపివేస్తు పార్ట్ టైమ్ జాబులు చేసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు దాదాపు 750 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. రేవంత్ రెడ్డి గారు విద్యా రంగానికి పెద్ద పీట వేస్తా అన్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అన్నారు. నేటికి విద్యా రంగానికి విద్యాశాఖమంత్రి లేకుండా ప్రభుత్వాన్ని నడుపుతున్న తీరు చూస్తే విద్యా వ్యవస్య పట్ల తమ చిత్త శుద్ధి ఉన్నదో అర్ధం అవుతుంది అన్నారు. మాటలే తప్ప చేతల్లో చేసిందేమీ లేదన్నారు. ప్రభుత్వ ఎప్పటికైనా స్పందించి వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో









పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పోరాటాలకు పూనుకుంటామన్నారు.

కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ అధ్యక్షాకార్యదర్శులు సుమయిర్, శివ శంకర్ టౌన్ ఉపాధ్యక్షులుఅదిల్ఎస్ఎఫ్ఐ నాయకులు యూసుఫ్, మజర్, ఆరీఫ్, హర్ష, రెహమాన్, అబ్బు, సుభాన్, ఆరీఫ్,అయాన్, మహేష్, శమి, ఫాయ్యుమ్, వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి టాపర్స్ కు ప్రతిభా పురస్కారములు.

- గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
- ఎంఈఓ చదువుల సత్యనారాయణ చేతుల మీదుగా..
- మోబిలైజెషన్ అధికారి బద్దం సుదర్శన్ రెడ్డి

జనసముద్రం న్యూస్ జులై 23.ఎల్కతుర్తి మండలం.

ఎల్కతుర్తి మండలంలోని అన్ని పాఠశాలలలో జడ్.పి.హెచ్.ఎస్, టి జీ ఎంఎస్, టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్, కేజీబీవీ పాఠశాలు గత సంవత్సరము 2024-25,మార్చ్ -2025, వార్షిక పరీక్షలు 10వ తరగతిలొ అత్యధిక మార్కులు సాధించిన స్కూల్ టాపర్స్ 17 మంది విద్యార్థులకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ప్రతిభాపురస్కారములనుమండలవిద్యాధికారి చదువుల సత్యనారాయణ చేతుల మీదుగా అందించారు.ప్రతిభా పురస్కారముగా మెమొంటో, శంకర్ నారాయణ డిక్షనరీ ఇవ్వడం జరిగినది.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పదవ తరగతిలో విజయం సాధించడం తొలి మెట్టు మాత్రమేనని పై తరగతులలో ఇలాగే విజయం కొనసాగించాలని,విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని



ఏర్పరచుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా ముందుకు సాగాలని, ప్రభుత్వ పాఠశాలలో మంచి అనుభవం కలిగియున్న ఉపాధ్యాయులతో ప్రభుత్వము విద్య అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయని ఇవి మీరు ఉపయోగించుకొని మంచి ఫలితాలు తీసుకొచ్చి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు బీటెక్, ట్రిపుల్ ఐటీ లో అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

అనంతరం కమ్యూనిటీ మోబిలైజెషన్ అధికారి బద్దం



సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మధురమ్మ ట్రస్ట్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు గత కొన్ని సంవత్సరములుగా అనేక కార్యక్రమాలు చేస్తున్నారని విద్యార్థులు కూడా బాగా చదివి ఉన్నత స్థాయిలో చేరుకొని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు,అనంతరంగెజిటెడ్ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, దుర్గా భవాని కిషన్ రావు,రవీందర్ రెడ్డి,సదానందం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు

# రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకోవాలి.

## నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ జులై 23,ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామం పాత గ్రామపంచాయతీ ఆవరణంలో(బి సి ఐ) ఉత్తమ పత్తి యాజమాన్య పథకం (డబ్ల్యు డబ్ల్యు ఎఫ్ ) ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ నిధి సహకారంతో నవ క్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. రావుల లత మాట్లాడుతూ.రైతులు తప్పకుండా మట్టి పరీక్ష చేసుకొని, సోయిల్ టెస్ట్ రిజల్ట్ ఆధారంగా ఎరువుల వినియోగించాలనీ, ముఖ్యంగా ఫోర్ ఆర్ పద్ధతిలో సరైన పోషకాన్ని,సరైన మోతాదులో, సరైన సమయంలో,సరైన ప్రదేశంలో వేసుకోవాలనీ, రైతులు గ్రామంలోని మట్టి పరీక్షల సమాచారాన్ని వినిగించుకోవాలనీ తెలపటం జరిగింది. రైతులు సేంద్రియ ఎరువులు జీవన ఎరువులు (పి ఎస్ బి కే ఎంబి)సూడోమోనస్,బేవెరియా బసియా కాషాయలు అజ్ఞాస్త్రం,నీమస్త్రం,జీవామృతం,వావిలాలకాషాయం




వంటివి వినియోగం పెంచాలనీ పంట వైవిధ్యం పెంచేందుకు మరియు నేలని కప్పిఉంచేందుకు, అంతరపంటలు, రక్షక, ఎర పంటలు సాగు చేయాలనీ,కాంప్లెక్స్ ఫర్టిలైజర్స్ వినియోగించరాదని తద్వారా బోరాన్, జింక్, మెగ్నీష్యం వంటి సూక్ష్మ పోషకలోపాలు ఏర్పడతాయని తెలపటం జంగింది. రైతులు డబ్ల్యూ డి సి వాడుకోవాలని, పంట అవశేషాలను నేలలో కలియ దున్నటం. బయోచర్ గురించి తెలపడం జరిగింది.




మెథడ్ డెమన్ స్టేషన్ లో భాగంగా గ్రామం స్థాయి బీసీఐ రైతులందరికి వావిలాల కాషాయం తయారీ చేసి ఇవ్వడం జరిగింది.

అనంతరం గ్రామంలో డప్పుల చప్పుల తో వీధి వీధి గాతిరుగుతూ అత్యంత విషపూరిత పురుగుమందుల పైన అవగాహన కలిపించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో బీసీఐ సిబ్బంది మౌనిక, రఘు, మోహన్, రాజేందర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి కృషి చెయ్యాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి

జనసముద్రం న్యూస్,జూలై 23

అల్లూరి జిల్లా,అరకు పార్లమెంట్ పరిధిలోనీ పాడేరు, అరకు, రంపచోడవరం నియోజకవర్గం లో నూతన జిల్లా బాధ్యతలు తీసుకున్న బీజేపీ కార్యకర్తలు, నాయకులు బీజేపీ బలోపేతానికి కృషి చెయ్యాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మఠం శాంత కుమారి పేర్కొన్నారుజిల్లా పార్టీ కార్యాలయం వద్ద బీజేపీ నాయకులతో కలిసి నూతన బాధ్యతలను ప్రకటించారు, మూడు నియోజకవర్గాల నుంచి అన్ని సామాజిక వర్గాల ను న్యాయం చేస్తూ నూతన జిల్లా కార్య వర్గం రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు ప్రకటించడం జరిగింది.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు గా నందోలి ఉమా మహేష్ (పాడేరు ) బిమిడి డోంబునాయుడు (అరకు ) ఈరోజు స్వప్న కుమారి (రంపచోడవరం ), ఉపాధ్యక్షులు గా తాంగుల సత్యవతి (అరకు ) జన్ని చిన్నతల్లి (అరకు ) కుడుముల వెంకటరమణ (పాడేరు ) శెట్టి రాజు బాబు (అరకు ) వంతల రామ్ చందర్ (అరకు ) ఈక బుల్లి కొండలు దొర (రంపచోడవరం ), రిమాలి రాజేశ్వరి (పాడేరు ), జిల్లా కార్యదర్శులు గా మోదుగు పెరమయ్య (రంపచోడవరం ), బొర్ర కామేశ్వరి (రంపచోడవరం )స్వాభి రామ్ చందర్ (అరకు ) వంతల గాసన్న (అరకు ) సాగెని సింహ చలం ( పాడేరు )మచ్చల మంగ తల్లి (పాడేరు ) కంద్రాల లక్ష్మి గురు ప్రసాద్ (రంపచోడవరం ) లోత భారతి (రంపచోడవరం ), కోశాధికారి గా కొర్ర



ఆనంద రావు (అరకు ) , ఐటీ ఇంచార్జి గా పండా ఈశ్వర్ రావు (పాడేరు ), బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ పాంగి మత్స్య కొండ బాబు (అరకు ) తదితరులు నియమితులైనట్లు ఆమె తెలిపారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైకర్ బోర్డు సభ్యులు కూడ కృష్ణ రావు, పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శులు సల్ల రామకృష్ణ,కె రాఘవేంద్ర రావు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు, ఏటా పాక మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గోకులం షెడ్డు నిర్మాణానికి దరఖాస్తుల ఆహ్వానం

ఒంటిమిట్ట, జనసంద్రం న్యూస్, జూలై 23:


ఒంటిమిట్ట మండలంలో గోకులం షెడ్లు నిర్మాణానికి లబ్ధిదారుల నుండి దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు ఒంటిమిట్ట పశువైద్యాధికారి డాక్టర్ ఉమా ఒక ప్రకటనలో తెలిపారు రెండు పశువుల షెడ్డు నిర్మాణానికి 1.15 లక్షలు నాలుగు పశువుల షెడ్డు నిర్మాణానికి 1.85 లక్షలు ఆరు పశువుల షెడ్డు నిర్మాణానికి 2.30 లక్షలు ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు ఇందులో లబ్ధిదారుని వాటా 10 శాతం చెల్లించాల్సి ఉంటుందన్నారు పశువుల షెడ్డు తోపాటు గొర్రెలు మేకలకు షెడ్లు నిర్మించుకోవచ్చు అన్నారు ఆసక్తిగల లబ్ధిదారులు దరఖాస్తు తో పాటు సన్నకారు రైతు సర్టిఫికెట్, జాబ్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్, ఎస్సీ ఎస్టీలు అయితే కుల ధ్రువీకరణపత్రాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు ఒంటిమిట్ట పశువుల ఆసుపత్రిలో సంప్రదించాలన్నారు

# చిగురుమామిడి డార్విన్ స్కూల్లో బోనాలు వేడుకలు



చిగుడు మామిడి జన సముద్రం న్యూస్ 23

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు చాటేలా ఆషాడమాసంలో బోనాలు ఉత్సవాలు జరుపుకోవడం మనఆనవాయితీ.ఈబోనాలసంబరాలనుమనచిగురుమామిడి డార్విన్ ఉన్నత పాఠశాలలోని బాల బాలికలంతా,పసుపు, కుంకుమ,వేపాకులతోఅలంకరించిన కుండను తలపై మోస్తూ.డప్పు చప్పులతో, పోతురాజు నృత్యాల నడుమ అమ్మవారికి ఘనంగా బోనం సమర్పించారు.



ఇట్టి కార్యక్రమంలో యాజమాన్యం కే.సమ్మిరెడ్డి,కే.దమయంతిఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బి.సతీష్, బి. రమేష్,ఏ,స్వప్న, ఎన్. భాగ్యలక్ష్మి, పి. జ్యోతి, జి. వసంత, జి. మౌనిక, ఎస్.చామంతి,గీత,శ్రీలత,అరుణ, మల్లికా,లిప్సా,సుస్మిత, సఫియా, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కుల పంపిణీ.

## చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

జనసముద్రం న్యూస్ జులై 23ఎల్కతుర్తి మండలం

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్ అన్నారు. మంగళవారం రోజున లబ్ధిదారులైనటువంటి ఎండి జయనాభికి మంజూరైన 40 వేల రూపాయల విలువ గల చెక్కును లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ, సీఎం సహాయనిధి వరమని అన్నారు.

కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్నసహాయనిధులుసద్వినియోగంచేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు సకాలంలో బ్యాంకు ఖాతాలోజమ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ



గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, మాజీ ఉపసర్పంచులు తంగెళ్ల ప్రవీణ్ కుమార్, ముచ్చ బుచ్చిరెడ్డి, గ్రామపంచాయతీ కారోబార్ హైమద్ పాషా, పల్లె రాజయ్య, కుక్కల రాయమల్లు, గూటం సమ్మిరెడ్డి, రావుల వెంకటరాజం, రావుల వీరస్వామి,ఎండి హమ్జాద్, తదితరులు పాల్గొన్నారు

# నేషనల్ స్టార్స్ ఎక్సలెన్స్ అవార్డు సొంతం చేసుకున్న మాస్టర్ అహ్మద్ ఖాన్.




( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

వైఎంకె అకాడమీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలొ విజయవాడ పట్టణంలోని గుజ్జల సరళ దేవి ఫంక్షన్ హాల్ లో నేషనల్ స్టార్స్ ఎక్సలెన్స్ అవార్డు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అవార్డు ఫంక్షన్ లో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ ను వైఎంకె అకాడమీ మాస్టర్ రూపస్ పాల్,సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా శాలువాలతో సన్మానం చేసి సర్టిఫికెట్ మెడల్ అందజేశారు.

సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ కాలనుగుణంగా దేశం లో రోజు రోజుకు ఆడవాళ్ళు, పిల్లలపై అసాంగిక చర్యలు పెరుగుతున్న సందర్భంగా ప్రతి ఒక్కరు తమ ప్రాణ రక్షణ కొరకు కుంగ్ ఫు, కరాటే వంటి విద్యను కచ్చితంగా నేర్చుకోవాలని ఆయన సూచించారు. కుంగ్ ఫు, కరాటే తో సెల్ఫ్ డిఫెన్స్ తో పాటుమెదడుశక్తిని,శరీరాన్నిఆరోగ్య కరంగా ఉంటుందని అన్నారు. తనకు ఈ అవార్డు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. మాస్టర్ అహ్మద్ ఖాన్ కు అవార్డు దక్కడంతో షాద్ నగర్ నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హుజురాబాద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన డిసిపి






జనసముద్రం న్యూస్ జూలై 23 హుజురాబాద్

కరీంనగర్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రోజున అడిషనల్ డి సి పి భీంరావు హుజురాబాద్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేయడమైనది.పోలీస్ స్టేషన్ లో గల వాహనాలు ప్రాపర్టీ మరియు ఇతర రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడమైనది. తర్వాత పోలీస్ సిబ్బందికి , పోలీసు స్టేషన్ కి వచ్చే ఫిర్యాదు దారులను మంచిగ రిసీవ్ చేసుకుని వారికి న్యాయం జరిగేటట్లు చూడాలని, అనుమానితులు, రౌడీలపైనిఘా పెట్టాలనిసూచించనైనది.

ఇట్టి కార్యక్రమంలో హుజరాబాద్ సిఐ కరుణాకర్ ,హుజురాబాద్ రూరల్ సిఐ పులి వెంకట్,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్పోలీస్యూనస్ అహ్మద్అలీ,డి.రాధా కిషన్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

# జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఏ ఎఫ్ సి ప్రిన్సిపాల్ బాధ్యతలు.

(జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ సార్, జి జె సి.కోరుట్ల ఎఫ్ ఏ సి ప్రిన్సిపాల్గా బాధ్యతలు స్వీకరించారు. ఉర్దూ మీడియం స్టాఫ్ ఎం డి మొయిజుద్దీన్, స్టాఫ్ సెక్రటరీ, ఎం డి ఎహ్తేషాముద్దీన్ కలీమ్ పరీక్ష కార్యదర్శి, లెక్చరర్లు శ్రీ అహ్మద్ మొహియుద్దీన్, ఎండి, రహమత్ అలీ, డి, ప్రశాంత్, షైకా ఫాతిమా మరియు సిబ్బంది అందరూ డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ సార్ను అభినందించి సత్కరించారు. జి జె సి కోరుట్ల ప్రిన్సిపాల్ దీర్ఘకాలిక సెలవులో ఉన్నందున, కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్, డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ సార్ ఉర్దూ మీడియం లెక్చరర్లచే సత్కార గౌరవాన్ని అందుకున్నారు తన ప్రసంగంలో చారిత్రాత్మక కోరుట్ల జూనియర్ కళాశాల యొక్క సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని మరియు ప్రిన్సిపాల్ గౌసుర్ రెహమాన్ సార్ నుండి తనకు లభించిన వారసత్వాన్ని హామీ ఇచ్చారు అన్ని లెక్చరర్లు మరియు విద్యార్థులు వారి ప్రాథమిక విధుల్లో నిజాయితీగా మునిగిపోవాలని హామీ ఇచ్చారు. డాక్టర్




ఇమ్రాన్ ఖాన్ పట్ల గౌరవం చూపించడానికి సమావేశంలో పాల్గొన్న సీనియర్ సిబ్బంది నటరాజ్, హబ్బెబ్ మొహమ్మద్, సంజీవ్, ఎ.శ్రీనివాస్, ఫాతిమా బేగం. షాహిద్ అలీ, ఫిరోజ్, ఫైజా బుటూల్, సజియా సుల్తానా ఇతర సిబ్బంది విద్యార్థులు అందరూ ఈ సమావేశంలో పాల్గొని డాక్టర్ ఇమ్రాన్ ఖాన్ పట్ల గౌరవం వ్యక్తం చేశారు.. ప్రిన్సిపాల్ ఎఫ్ ఏ సి, కోరుట్ల జూనియర్ కళాశాల.

## రాష్ట్రస్థాయి పోటీలకు తెనగల్లు గ్రామ పాఠశాల విద్యార్థులు ఎంపిక

**. కుందుర్పి,జన సముద్రం, న్యూస్ జూలై,23,**

రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు మండలంలోని తెనగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న శివాజీ 10వ ,తరగతి చదువుతున్న రామ్ చరణ్‌లు ఇరువురు సబ్ జూనియర్స్ విభాగంలో ఎంపికైనట్లు మంగళవారం ఆ పాఠశాల హెచ్ఎం ,దస్తగిరి,వ్యాయామ ఉపాధ్యాయులు ,మహేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాలుర బాల్ బాడ్మింటన్ పోటీలో భాగంగా అనంతపురంలో జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ చూపి ప్రకాశంజిల్లాలోజరిగేరాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు




వారు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలోపాల్గొనే విద్యార్థులను ఆ పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామప్రజలు అభినందించారు.

## గ్రామీణ ఉపాధి పథకంలో అవినీతి పై విజిలెన్స్ విచారణ చేయాలి
## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి.కదిరప్ప



**కదిరి,జనసముద్రం న్యూస్ జూలై 23:-**

శ్రీ సత్య సాయి జిల్లా ప్రతి మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులు అధికారులు మరియు అధికార పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏకపక్షంగా నిర్వహించ బడుతున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం ఆరోపించింది.గ్రామీణ ఉపాధి పథకంలో పనులకు సంబంధించి దొంగ మస్టర్ల పేర్లతో నకిలీ బిల్లులు వేసి నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఉపాధి హామీకి సంబంధించిన అధికారులు టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు అంశాన్ని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి కదిరప్ప ప్రస్తావించారు.ఈ అవినీతిపై తక్షణమే విజిలెన్స్ శాఖ ద్వారా విచారణ జరిపి,నిజమైన ఉపాధి కూలీలకు న్యాయం చేయాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ (పిడీ) ని డిమాండ్ చేశారు.లేని పక్షం లో జిల్లాలో ఉపాధి కూలీల పక్షాన జరుగుతున్న అవినీతి,అక్రమాలపై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి,న్యాయం జరిగే వరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు,ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## మామిడి రైతులకి పొగాకు రైతులకి గిట్టుబాటు లేదు కానీ
## పవన్ కళ్యాణ్ సినిమాలకు మాత్రం గిట్టుబాటు ధరలు
## ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదు పవన్ కళ్యాణ్ ప్రభుత్వం

**దర్శి జూలై 22 జనసముద్రం న్యూస్**

రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల కాంగ్రెస్ పార్టీ చైర్మన్దర్శి నియోజకవర్గం సమన్వయకర్త
కైపువెంకటకృష్ణారెడ్డికూటమిప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు
ఆంధ్రఅనిఅమ్మేయాలన్నాఅచ్చెన్నాయుడు
ఈప్రభుత్వంమహిళలవ్యతిరేకి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతగాని కూటమి ప్రభుత్వం



గతసంవత్సరంఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు అన్నారు ఈ రోజుకి అమలు కాలేదు విజయనగరం జిల్లా కొత్తవలససభలోఅచ్చెన్నాయుడుప్రభుత్వంచేతకానితనాన్ని తెలియజేశారు

రైతుల కష్టాల్ని గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం మామిడి రైతులు పొగాకు రైతులకి గిట్టుబాటు లేదు కానీ పవన్ కళ్యాణ్ సినిమాలకు మాత్రం గిట్టుబాటు ధరలు
ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదు పవన్ కళ్యాణ్ ప్రభుత్వం
గ్రామపంచాయతీ నిధులు దారి మళ్లింపు
15 ఫైనాన్స్ నిధులు పంచాయితీకి రావడం లేదు గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు నిధులు లేక పనులు గాలికి వదిలేశారు
గ్రామాలలోప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు అభివృద్ధి కుంటుపడింది
ప్రజల వ్యతిరేక నిర్ణయాలపై కాంగ్రెస్ పార్టీ తిరుగుబాటు చేస్తుంది

## మానుకోటకు దాశరధి పేరు పెట్టాలి
## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జులై 23**



మానుకోట జిల్లాకు దాశరథి పేరు పెట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. నా తెలంగాణ కోటిరతనాల వీణ అని నినదించి తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమాలకు ప్రేరణనందించిన గొప్ప విప్లవ కవి దాశరథి అని కొనియాడారు. నాటి నైజాం నిరంకుశ పాలనపై అగ్నిధార కురిపించి ప్రజల్లో ఉద్యమ చైతన్యాగ్ని రగిల్చి తెలంగాణ సాయుధపోరాటంలో ముఖ్యభూమికను పోషించిన దాశరథి పోరాట స్ఫూర్తి భవిష్యత్ తరాలకు దిక్సూచి అని అన్నాడు. మరోవైపు సినిమా పాటలు రాస్తూ గొప్ప కవిగా చలనచిత్ర రంగంలో తనదైన ముద్రవేసుకొని మానుకోట ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన కవి దాశరథి అని పేర్కొన్నారు. ఇంతటి గొప్పవ్యక్తికి తగినంత గుర్తింపు, గౌరవం రాకపోవడం దురదృష్టకరమని విచారం వ్యక్తంచేశారు. 1925లో ఇదేరోజున మానుకోట జిల్లా చిన్నగూడూరులో జన్మించిన దాశరథి నవంబర్ 5, 1987న భువినుండి డివికేగారని అన్నాడు. ప్రస్తుతం దాశరథి శతజయంతి సందర్భంగా అయినా మానుకోట జిల్లాకు దాశరథి మానుకోట జిల్లాగా నామకరణం చేసి ఆమహానుభావుడికి ఘనమైన నివాళులర్పించాలని ఆకాంక్షించారు. ఆదిశగా ప్రబుత్వం అడుగులు వేయాలని కోరారు.

## శతజయంతిశతాంజలీ.డాక్టర్ అశోక్ పరికిపండ్ల



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ జూలై 23**

మహబూబాబాద్ జిల్లా లో నాతెలంగాణ ప్రజల. కోటి రతనాల హృదయ తంతులను మీటి.దోపిడీ పాలనపై అలుపెరుగని పోరు సలిపిన ఉద్యమకారుడు. అన్యాయంపై అక్షర శస్త్రాలను ఎక్కుపెట్టిన విలుకాడు.నిజాం భూస్వామ్య పాలనపై నిప్పులు చెరిగిన అగ్నిధార.నా పేరు ప్రజా కోటి నా ఊరు ప్రజా వాటి అంటూ.భూమికోసం భుక్తి కోసం బానిసత్వ విముక్తి కోసం నిజాంపై పోరాడిన అక్షరయోధుడు సాంప్రదాయ, గేయ, ప్రణయ, ప్రళయ కవిత్వంతో అక్షర నక్షత్రాల సృష్టి కర్త.తెలుగు సంస్కృతి వారసుడు ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవి. సామాజిక వైద్యులు.చిత్ర పరిశ్రమ లలిత గేయాల కీర్తిశిఖరుడు.అగ్ని ధార రుద్రవీణ తో మహా బోధిగా ఆలోచనలోచనాలతో తిమిరంతో సమరం చేసి ప్రతి వారి కంటిపాపలో నిలిచిపోయిన కవితా పుష్పకం.పునర్నవంతో వాగ్దానం చేసిన మహా0ద్రోదయం,నిజాం నిరంకుశ పాలనపై నిప్పుల అగ్ని ధార కురిపించిన కవితాచార్యులు దాశరధి కృష్ణమాచార్యులు మీకు శతాంజలులు.

## హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నిక..

**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

భువనగిరి హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శ్రీ దిడ్డి సత్యం గురుస్వామి గారికి అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ శ్రీ అయిత రాములు గారు, సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నరేంద్ర శర్మ పండిత్ తివారి ఆర్గనైజింగ్ సెక్రటరీ చీకటిమల్ల రాములు , ఆలయ కమిటీ సభ్యులు రావుల శ్రీధర్ పాకల సోమన్న , సగ్గుల చంద్రశేఖర్ , ఏంకోజి తదితరులు పాల్గొన్నారు.



## వేదోక్తంగా నవ చండీయాగం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి.!

**జనసముద్రం న్యూస్,,జూలై 23.**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**

మాచర్ల మండల పరిధిలో గల స్థానిక కొత్తపల్లి జంక్షన్ వద్దనున్న ఎమ్మెస్సార్ టౌన్ షిప్ నందు టౌన్ షిప్ అధినేత మద్దిగపు శివరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన శ్రీ నవ చండీయాగ మహోత్సవం వేదోక్తంగా ముగిసింది. ఈ యాగ క్రతువులో మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆయన సతీమణి శోభారాణి సమేతంగా పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులను టౌన్ షిప్ యాజమాన్యం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం యాగశాలలో కొలువుదీర్చినఅమ్మవారికి ఎమ్మెల్యే



జూలకంటి,శోభారాణిలుఘనంగాపూజలునిర్వహించారు.పూజాకార్యక్రమాలుఅనంతరం వేదపండితులు వేదమంత్రోచ్ఛరణలు నడుమ పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం



పార్టీ సీనియర్ నాయకులు మద్దిగపు వెంకట్రామిరెడ్డి, పంగులూరి పుల్లయ్య, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి,మాచర్లపట్టణతెలుగుదేశంపార్టీనాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## ఒంటిమిట్ట చెరువు ఎత్తిపోతల పథకానికి టి టి డి నిధులు కేటాయించకపోవడం శోచనీయం

**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్ జూలై 23:**

ఒంటిమిట్ట చెరువు ఎత్తిపోతల పథకానికి టీటీడీ పాలకమండలిసమావేశంలోవిధులుకేటాయించకపోవడం శోచనీయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య తెలిపారు

**ఒంటిమిట్టలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ నెల 11 తేదీన ఒంటిమిట్టలో జరిగిన శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు అందించే ఇనుప పైపు నిర్మాణానికి టీటీడీ ద్వారా 12 కోట్ల రూపాయలు మంజూరు చేయించి శాశ్వత ప్రాతిపదికన ఒంటిమిట్ట చెరువుకు నీటి సరఫరా చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమాన్ని టిటిడి నిధుల ద్వారా చేయిస్తామని ముఖ్యమంత్రివర్యులు ప్రకటించడం గమనార్హం. కాగా మంగళవారం తిరుపతిలో జరిగిన టిటిడి పాలక మండలి సభ్యుల సమావేశంలో ఒంటిమిట్ట చెరువు పై బోర్డు తన విధాన నిర్ణయాన్ని ప్రకటించకపోవడం పట్ల ఈ మండలంలోని రైతన్నలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. మైనర్ ఇరిగేషన్ లో ఉన్న ఒంటిమిట్ట చెరువు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పూర్తిస్థాయిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నడపాలంటే పంపు హౌస్ ఉన్న సోమశిల బ్యాక్ వాటర్ కూడమలూరు వద్దనుండి కో ట పాడు కనుమ వరకు ఇనప పైపులతో కూడిన పంప్ లైన్ వేసేందుకు సుమారు 12 కోట్ల రూపాయలు అవసరం ఉందని అధికారులు సీఎం చంద్రబాబు కి నివేదించడం జరిగిందన్నారు.

సోమశిల బ్యాక్ వాటర్అందుబాటులో ఉన్న కూడా వినియోగించుకోలేని దుస్థితి ఒంటిమిట్ట మండల రైతాంగానికి వాపోయారు.

తక్షణం సీఎం చంద్రబాబు ఒంటిమిట్ట మండల రైతాంగానికి చేసిన వాగ్దానాన్ని టిటిడి బోర్డు పాలకమండలి వెంటనే ఆమోదించి 12 కోట్ల రూపాయలను విడుదల చేయాలని ఒంటిమిట్ట మండలం రైతంగం తరపున మరియు తెలుగుదేశం పార్టీ పక్షాన సవినయంగా పాలకమండలి చైర్మన్ , బి ఆర్ నాయుడు కి సవి నయంగా విజ్ఞప్తి చేస్తున్నాను. కాగా ఒంటిమిట్టలో శాశ్వత అన్నదాన



పథక నిర్వహణకు గాను తాత్కాలిక ప్రాతిపదిక పైన నిర్మాణాలను ఏర్పాటును చేసేందుకు గాను మంగళవారం జరిగిన టిటిడి పాలకు మండలిలో 4.35 కోట్లు కేటాయించడం శుభపరిణామమని ఒంటిమిట్ట మండల ప్రజల తరపున టీటీడీ పాలక మండలి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

## లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం నూతన భవన నిర్మాణానికి విరాళం అందజేసిన చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.23)**
**జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-**

బోయిన్ పల్లిలోని మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నివాసంలో ఘట్కేసర్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం నాయకులు కలవడం జరిగింది.ఘట్కేసర్ మున్సిపాలిటీలో లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం నూతన భవన నిర్మాణా శంకుస్థాపన సందర్భంగా విచ్చేసి,భవన నిర్మాణానికి తన వంతు సహాయంగా రూపాయలు 5 లక్షలు మాజీ మంత్రి,మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రకటించడం జరిగింది.ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రోజున భవన నిర్మాణానికి తన సొంత నిధులు 5 లక్షల రూపాయలు సంఘ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బండారి



శ్రీనివాస్ గౌడ్ మరియు లాల్ బహదూర్ స్మారక యువజన సంఘం అధ్యక్షులు చేకూరి బ్రహ్మం మాట్లాడుతూ మల్లారెడ్డి తన దాన గుణాన్ని మరొకసారి చాటుకున్నారు.తన నియోజవర్గంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రతి యువజన సంఘాలు,కుల సంఘాలు దేవాలయాలకు తన సొంత డబ్బులు వెచ్చించి,నిర్మాణాలను చేయించడం రాష్ట్రంలోనే మేడ్చల్నియోజకవర్గంనీఒకఆదర్శనియోజకవర్గంగా, తీర్చి దిద్దడం ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు అని,ఇటువంటి ప్రజా ప్రతినిధి మనకు దొరకడం మనం చాలా అదృష్టవంతులమని,అదేవిధంగా తనకున్న విద్యాసంస్థలు వైద్యం పరంగా ప్రతి ఒక్క బీద కుటుంబాలకు సేవలు అందించడం చాలా అభినందనీయమని వారు అన్నారు.మన సంఘానికి అడగకముందే తాను సహాయం అందించడం మా సంఘంతరపున వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ లు మేకల నర్సింగ్ రావు,దీకొండ రఘు,సంఘం సభ్యులుకొన్నెశంకర్‌గౌడ్,భోగఅర్జున్,కృష్ణారెడ్డి,అంజయ్య,బచ్చు నగేష్ కుమార్ గుప్తా,అల్లు కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు జరిగే విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

**జనసముద్రం న్యూస్ జులై.23. నల్గొండ జిల్లా దేవరకొండ**

వామపక్ష.విద్యార్థిసంఘాలు ఏఐఎస్ఎఫ్-ఎస్ఎఫ్ఐ తెలంగాణరాష్ట్రంలోప్రభుత్వ పాఠశాలలు ,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ,ప్రైవేట్‌విద్యాసంస్థల్లోఫీజులదోపిడినీ అరికట్టాలని, రాష్ట్రంలోవిద్యాశాఖకుప్రత్యేకమంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్‌కళాశాలలబంద్‌నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్‌జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగా వెంకటేష్ లు మంగళవారం నాడు దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ప్రెస్ మీట్ లో వారు తెలిపారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

డిమాండ్స్

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని.

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, వెంటనే విడుదల చేయాలని... గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలని.మెస్ కాస్మోటిక్ ఛార్జీలను పెంచాలని.

విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలని.

ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలని. ప్రైవేట్,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని. విద్యార్థులకు ఆర్ టి సి లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలని.నూతన జాతీయ విద్య విధానం.ఎన్ ఇ పి. 2020.తెలంగాణలోఅమలుచెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని. పైన పేర్కొన్న డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ




సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా విజయవంతం చేయవలసిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వట్టేపు శివకుమార్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు జెల్లెల్లఇద్దిరాములు,ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు పొట్ల రాకేష్, కొమ్ము భాను, నారిమల్ల స్టాలిన్,సాంబ, శివ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పిఆర్టియు తోనే సాధ్యం

**- పెద్దేముల్ పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు సభ్యత్వ నమోదు కార్యక్రమము**
**- పెద్దేముల్,మారేపల్లి,**
**- జనగాం,ఇందూరు,మాంబాపూర్,గాజీపూర్,కందనెల్లి పాఠశాల లో సభ్యత్వ నమోదు కార్యక్రమము**

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ (జూలై 23)**

పెద్దెముల్ పిఆర్టియు మండల శాఖ ఆధ్వర్యములో మంగళవారం నాడు ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికీ వికారాబాద్ జిల్లా పిఆర్టియు అధ్యక్షులు కడియాల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలోఉపాధ్యాయులుఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పిఆర్టియు ఎల్లవేళలా కృషి చేస్తోందన్నారు.పిఆర్టియు తోనే ఉపాధ్యాయుల సమస్యలుతీర్చడం సాధ్యం అవుతుందన్నారు.

అంకితభావం గల ప్రాథమిక సభ్యులే పిఆర్టియు ను బలోపేతం చేసి ముందుకు నడిపిస్తారని అన్నారు.

ఉపాధ్యాయులు సంఘ నిర్మాణంలో చురుకుగా పాల్గొని అండగా ఉన్నప్పుడే సంఘం కూడా బలంగా ఉండి ఉపాధ్యాయులకు అండగా ఉంటుందని అన్నారు.అందరు కలిసి కట్టుగా ఉందీ పిఆర్టియు సభ్యత్వ నామోదును జయప్రదం చేయాలన్నారు.

పెద్దేముల్‌మండలంపిఆర్టియుఅధ్యక్షుడునవీన్‌కుమార్ ,ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోనిఉపాధ్యాయులకు సేవలందించడంలో సమస్యల పరిష్కారం లోని అహర్నిశలు పిఆర్టియు కృషి చేస్తుందని అన్నారు.పిఆర్టియు లో సభాత్వం వల్ల ఉపాధ్యాయులకు ఎన్నో సేవలందుతాయని కావున సంఘ నిర్మాణానికీ కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమములో పిఆర్టియు రాష్ట్ర భాద్యులు ద్యావరి



నరేందర్ రెడ్డి,గోపాల్, హేరూర్ ఆనంద్ కుమార్, గోబ్యానాయక్, విజయలక్ష్మి,జిల్లా భాద్యులు అశోక్, రమేష్ మండల భాద్యులు బంధ్యప్ప, శివకుమార్, గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పాఠశాలల సందర్శన, పాఠశాల భవనాల పరిస్థితిపై సమీక్ష,

(జులై.23)జనసముద్రం న్యూస్
నాగర్ కర్నూల్ జిల్లా ,బిజినపల్లి మండలం
నంది వడ్డేమాన్ గ్రామం

తరగతి గదుల సమస్య పరిష్కారం కోసం తక్షణ చర్యలు, ఉన్నత పాఠశాలలో కలెక్టర్ తరగతులు సందర్శించి విద్యార్థులతో మమేకం,
పదవ తరగతి విద్యార్థులకు కలెక్టర్ సలహాలు,
ప్రతి విద్యార్థికి నోట్‌బుక్స్, యూనిఫాంలు అందేలా చర్యలు విద్యార్థులకు గణిత సబ్జెక్టును కలెక్టర్ బోధించారు, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ ప్రాథమిక పాఠశాలనుజిల్లాకలెక్టర్బాదావత్సంతోష్ఆకస్మికం గా తనిఖీ చేశారు,
ఈ సందర్భంగా పాఠశాలలోని పలు అంశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ స్వయంగా పరిశీలించారు. ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల తరగతి గదులను గ్రామంలోని మరో పాఠశాలకు మార్చేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని కలెక్టర్ డీఈఓను ఆదేశించారు.
ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో అక్షరాలు, పదాలు చదివించారు. పాఠశాలను భవనం





స్థితిగతులను కలెక్టర్ పరిశీలించారు. తరగతి గదులు స్థితుల వ్యవస్థలో ఉంటే ఇదే గ్రామంలో ఉన్న మరో పాఠశాలకు తరగతి గదులను మార్పు చేయాలని కలెక్టర్ డిఇఓ ను ఆదేశించారు. విద్యార్థుల భద్రత పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు ఉపాధ్యాయుల వివరాలు విద్యార్థుల రోజువారి హాజర అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు.
ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, పదవ తరగతి విద్యార్థులకు గణిత పాఠాలు బోధించి, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను పరిశీలించారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులు ఇప్పటి నుంచే స్పష్టమైన ప్రణాళికతో చదివి విజయాన్ని సాధించాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివిఉన్నతస్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు.
ప్రతివిద్యార్థికినోట్‌బుక్స్,యూనిఫాంలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వంట గదిని పరిశీలించి, విద్యార్థులకు శుచి, శుభ్రతలతో కూడిన నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.
కలెక్టర్ వెంట రాష్ట్ర ఓపెన్ స్కూల్ డైరెక్టర్ శ్రీహరి, నాగర్ కర్నూల్ డీఈఓ రమేష్ కుమార్, ఎంఈఓ, తాహసిల్దార్ తదితరులు ఉన్నారు.

# మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్

(జులై.23)జనసముద్రం న్యూస్
నాగర్ కర్నూల్ జిల్లా ,బిజినపల్లి మండలం
నంది వడ్డేమాన్ గ్రామం

ఘనంగాదాశరథి101వ, జయంతి కోటి గొంతుకల రుద్రవీణ దాశరథి చైతన్య అగ్నిధార దాశరథి పీడితుల గొంతుక దాశరథి చైతన్య గీతిక దాశరధీ కవిత మంగళవారం రోజు బిజినపల్లి మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో ప్రజల గొంతుకలరుద్రవీణప్రజాకవిదాశరథికృష్ణమాచార్యుల 101వ,జయంతి ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు
మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ నా పేరు ప్రజా కోటి, మా ఊరు ప్రజావాణి అన్న ప్రళయ కవితామూర్తి దాశరథి ,తన కవితలతో గేయాలతో తెలంగాణ ప్రజల గుండెచప్పుడు నిజాం కు వినిపించిన నిప్పురవ్వ దాశరథి .నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ కోటి గొంతుకల వీణ అంటూ నినదించిన ధిక్కారస్వరం నిజాం ప్రభుత్వంపై నిప్పుల పైన కాగిన దండోర దరువై సమాజ హితం కోసం సాహిత్యం ద్వారా ప్రజలను చైతన్యం చేసిన మహాకవి స్వాతంత్ర సమరయోధుడు అభ్యుదయకవిమానవతావాదిదాశరథికృష్ణమాచార్యు లు తెలంగాణ సాహితీ సౌరభం నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించిన తెలంగాణ సమాజంలో జాగృతి రగిలించిన మహనీయుడు అగ్నిధార పేరుతో తెలంగాణ ప్రజల్లో ఉద్యమ



చైతన్యం రగిలించినమహాకవి దాశరథి .నిజాం నిరంకుశత్వం పై తన కలంతో గర్జించిన యోధుడు దాశరథికృష్ణమాచార్యులు అక్షరాలను ఆయుధాలుగా మలచి అరాచకత్వం పై అగ్నిధార కురిపించారు బాల్యం నుంచే పద్యాలు రాయడం మొదలు పెట్టిన ఆయన భూస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా తన రచనలలో కొనసాగించారు పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని నా తెలంగాణ కోటి రతనాల వీణ నా తెలంగాణ కోటి అందాల జానం టు నా తెలంగాణ కోటి గొంతుకల కొనఅంటూ నినదించిన దిక్కార కవి అక్షర శరధి అగ్నిధార కురిపించి ,రుద్రవీణ మోగించి దాశరథి కవన శతఘ్ని క నైజంగద్దెకూలింది.
దాశరథి నిప్పురవ్వ లాంటి అక్షరాలతో కవిత్వమనే వైద్యం యుద్ధ నగర మోగిస్తూ ఇప్పుడు దద్దరిల్లేలా సాహిత్య తిరుగుబాటు ఎగురవేశాడు తరతరాలుగా బూజుపట్టిన నిజాం పాలనపై సమర నాదం చేశాడు నా పేరు ప్రజా కోటి నా ఊరు ప్రజావాణి అన్న కవితామూర్తి దాశరథి తన కవితలతో గేయాలతో తెలంగాణ ప్రజల గుండెచప్పుడు నిజాం వినిపించిన, నిజాం నిరంకుశ గుండెల్లో నిద్రపోయిన కవితా కేతనం తెలంగాణ కోసం గళమెత్తిన తిరుగుబాటు జెండా భూస్వాములకు పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాటంసల్పిన పోరుబిడ్డ దాశరథి కృష్ణమాచార్యులు నిత్యం సమాజచైతన్య దీపాన్ని తన కవితలతో వెలిగించిన చైతన్య దీప్తి అతడు ,తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధార గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన పోరాట యోధుడు దాశరథి , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తన కలాన్ని పదును పెట్టిన దాశరథి పదునైన మాటలు పాటలతో ప్రజలను చైతన్యం చేసినా జనం కవి దాశరథినిజాంప్రభుత్వంచేతజైలుశిక్షఅనుభవించాడు రాష్ట్ర కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు పొందాడు అగ్నిధార రుద్రవీణ మార్పు నా తీర్పు నేత్రపర్వం గాలి గీతాలతో కవితా సంపుటాలు ముఖ్యమైనవి సినీగేయ రచయితగా ఎన్నో పాటలను రాసి సమాజాన్ని ప్రభావితం చేసినట్టు వంటి ప్రజల కవిదాశరథి ,కవులు ప్రజల కోసమే తన కవిత్వాన్ని రాయాలని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజలను చైతన్యం చేయడానికి తన కవితలను కొనసాగించాలనిప్రజా కవులను కోరారు .
ఈ కార్యక్రమంలో రత్న శేఖర్, రాజప్ప, మహమ్మద్ ,అశోక్ కుమార్, కొములయ్య, ఊర్మిళ, విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ నుంచి మొదలుకొని బీసీ డిక్లరేషన్

- అడుగడుగున బీసీలకు మోసమే కాంగ్రెస్ అసలు వైఖరి- బిఆర్ఎస్
- అందుబాటులో ఉన్న బీసీ నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం
- బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసంపై చర్చ

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి మోసపూరిత వైఖరినే అనుసరిస్తుందని బిఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడింది. కుల గణన నుండి ప్రారంభించి, ప్రస్తుత ప్రభుత్వం తీసుకువస్తున్న ఆర్డినెన్స్ వరకు అన్ని స్థాయిల్లోనూ బీసీలను మోసం చేయడమే కాంగ్రెస్ అసలైన లక్ష్యంగా ఉందని విమర్శించింది. బోనాల పండుగ సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఇంట్లో అందుబాటులో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులతో జరిగిన సమావేశంలో బీసీల పట్ల కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహపూరిత కార్యక్రమాల పైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కేవలం బీసీలను మోసం చేయాలన్న



దురుద్దేశంతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పన అంశంలో, ప్రతి సందర్భంలో చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. తాము తీసుకువచ్చిన చట్టం ఆమోదం పొందదని తెలిసినా, మరోసారి ఆర్డినెన్స్ పేరుతో కొత్త నాటకానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతోందని వారు పేర్కొన్నారు. కుల గణన జీవో నుండి గణన ప్రక్రియ వరకు బీసీల సంఖ్యను తగ్గించి చూపడంలో కాంగ్రెస్ దురుద్దేశం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయకుండా బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తుందన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంలో కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిందన్నారు. తాము చేపట్టిన ప్రతి ప్రక్రియలో ఉన్న లోపాలు లొసుగులు ముందే తెలిసినా,బీసీలనుమోసం చేయాలన్న దురాలోచనతో ఇప్పుడు కోర్టుల పేరుతో, చట్టపరమైన నిబంధనలు చూపిస్తూ తప్పించుకోవడానికి కాంగ్రెస్ రంగం సిద్ధం చేస్తున్నదన్నారు.
కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కులగనన మరింత శాస్త్రీయంగా జరగాలని చెప్పే కాంగ్రెస్ పార్టీ%ా%. అత్యంత లోప బూహిష్టంగా దురుద్దేశపూర్వకంగా నిర్వహించిన కుల గణన సర్వేను జాతీయ రోల్ మోడల్‌గా చెప్పడం ద్వారా తెలంగాణ ప్రజల్ని మోసం చేయడమే కాకుండా, జాతీయ వేదికలపై అబద్ధాలు చెబుతున్నదని నేతలు మండిపడ్డారు. ఒకవైపు 42% రిజర్వేషన్ల అంశంలో బీసీలను మోసం చేస్తూనే%ా% బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ కూడా కాంగ్రెస్ అమలు చేయకుండా బీసీలను మభ్యపెడుతుందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల కోసం ప్రారంభించిన పథకాలను రద్దు చేసి కొత్త పథకాలు ప్రారంభించకపోవడం ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ వారికి చేస్తున్న ద్రోహమే అన్నారు.

# విద్యార్థులవిద్యాసంస్థల సమస్యలపై నేడు జరగబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయండి!
## పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం

ఖానాపూర్‌నియోజకవర్గం,జనసముద్రం న్యూస్ జూలై 23

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు విద్యాసంస్థల సమస్యలను పరిష్కరించాలని నేడు జరగబోయే విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు కే ప్రభంజన్ తెలిపారు సందర్భంగా ప్రభంజనం మాట్లాడుతూ
ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రణ చట్టం తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్ విడుదల చేయాలని.
అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని.







నిప్ 2020 రద్దుచేసి, తెలంగాణ అసెంబ్లీలో అమలు చేయకుండా తీర్మానం చేయాలి
పెండింగ్ మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలి. అనే డిమాండ్లు చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది అని తెలిపారు
రేపు జరగబోయే విద్యాసంస్థల బంద్ ని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు
ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.23)జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలో 8వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అయిన రాచమల్ల భార్గవ తేజ గత కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్ లో మరణించడం జరిగింది. దానికిగాను బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం యొక్క ఇన్సూరెన్స్ రూ.2,00,000/- రూపాయల చెక్కును మంగళవారం రోజున భువనగిరి మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి చేతుల మీదుగా భార్గవ తేజ తల్లి సరోజకి అందజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ మరియు మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,



బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,నాయకులు ఇట్టబోయిన గోపాల్,మాజీ కౌన్సిలర్ కాజా ఆజీమోద్దీన్,8వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాచమల్ల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ పై మున్సిపల్ అధికారుల అవినీతి జాడ్యం..పెండింగ్‌లో దరఖాస్తులు



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.23) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-

ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న స్థలాల యాజమానులకు అధికారులు,సిబ్బంది చుక్కలు చూపిస్తున్నారని,
మూడు స్థాయిలలో నిర్వహిస్తున్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియలో అధికారులు వివిధ కొర్రీలు పెట్టి ప్లాట్ల యాజమానుల నుండి అందినకాడికి డబ్బులు వసూలు చేస్తున్నారని ఘట్కేసర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆరోపించారు.ఎల్2,ఎల్3 పూర్తి అయితే గానీ ఫీజులు చెల్లించే అవకాశం ఉండదు.కానీ ఎల్1 దశలో రెవెన్యూ, ఇరిగేషన్‌తోపాటు,హెచ్ఎండీఏ అధికారులు సంబంధిత దరఖాస్తులను పరిశీలించాల్సీ ఉంటుంది.ఫీజు పూర్తిగా చెల్లించి ఎల్ 2,ఎల్ 3 పూర్తయిన దరఖాస్తులను సైతం పెండింగ్‌లో పెడుతున్నారని,మున్సిపల్ కమిషనర్ ను కలిస్తే పని పూర్తవుతుంది డబ్బులు ఆశిస్తున్నారు.అక్రమ లేఔట్ లో కొనుగోలు చేసిన ప్లాట్లు క్రమబద్దీకరణ చేసుకోవాలనుకుంటున్న ప్లాట్ల యాజమానులకు అవినీతికి అలవాటు పడిన అధికారులు రేపు మాపు అంటూ సెర్చింగ్ చుట్టు తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని,జిల్లా కలెక్టరు స్పందించి ఎల్ 2,ఎల్ 3 పూర్తయిన దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టిన అధికారుల పై చర్యలు తీసుకోవాలన్నారు.

# దివ్యాంగుల మహా సదస్సును జయప్రదం చేయండి : వల్లేపోగు వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్, పినపాక, జులై 23.



తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేస్తుందని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఆయన పినపాక మండలం,వెంకట్రావు పేట గ్రామంలో దివ్యాంగుల ఇళ్లను సందర్శించి ఈనెల 24న కొత్తగూడెంలో జరిగే దివ్యాంగుల మహా గర్జన సన్నాహ సదస్సును జయప్రదం చేయాలని, తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు నెలకు రూ.15 వేల పెంపుపై 'మా గోస పేరు'తో సదస్సు జరుగుతుందన్నారు . కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్ రూ.4వేలు, దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలు, తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ.15 వేల పెన్షన్‌ను మంజూరు చేసి హామీ ఇచ్చిన రోజు నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితునికి ధైర్యంగా ఉండమని ఆందోళన చెందవద్దని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జూలై 23

మంచిర్యాల్ జిల్లా జన్నారం మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గొర్రె శాంతయ్య కువైట్ దేశంలో చిక్కుకున్న సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ గొర్రె శాంతయ్య తో మాట్లాడి ధైర్యాన్ని కల్పించారు. కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి కుటుంబానికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని గొర్రె శాంతయ్య ని కువైట్ దేశం నుండి మన దేశానికి రప్పించే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, మండల ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మామిడిపల్లి ఇందయ్య, రాంపూర్ మాజీ సర్పంచ్ అలుగునూరి పద్మారావు, సయ్యద్ సమీర్, మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు

# అర్హులందరికీ రేషన్ కార్డులు పంపిణీ - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి







జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 23)

యాలాల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించిన దాదాపు 877 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరం 54 మంది లబ్ధిదారులకు 54,06,264/- రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్ యాలాల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు తథితరులు పాల్గొన్నారు.

# అజోల్లా జాతి మొక్కలు వరి పొలాలకు మేలు : ఏవో వెంకటేశ్వర్లు.

జనసముద్రం న్యూస్,పినపాక, జులై 23.

అజోల్లా ఫెర్న్ జాతి మొక్కను వరి పొలాల్లో వేయటం వలన పొలం అంతటా విస్తరించి గాలిలోని నత్రజనిని నేలలో స్థిరీకరిస్తుందని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పినపాక మండల పరిధిలోనీ జానంపేట గ్రామంలో జానంపేట క్లస్టర్ ఏఈఓ నాగేశ్వరరావు, పినపాక క్లస్టర్ ఏఈఓ రమేష్ , స్థానిక రైతులతో కలిసి అజోల్లా కల్చర్ జాతి మొక్కను ఇటీవల నాట్లు వేసిన వరి పొలాల్లో వదిలారు.
అనంతరం ఏఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అజోల్లా ఫెర్న్ జాతి మొక్క అని దాన్ని వరి పొలాల్లో వేయటం వలన ఎరువుల ఖర్చు తగ్గించడమే కాకుండా నేలలో సేంద్రియ పదార్థాలు కూడా పెరిగి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. పాడి రైతులు పాలిచ్చే పశువులకు దీన్ని దాణ గా వేయడం వలన పాలలో వెన్న శాతం కూడా పెరుగుతుందని తెలిపారు.అజోల్లా కల్చర్



ఉచితంగా ఇస్తామని కావలసిన రైతులు జానంపేట రైతువేదిక లో సంప్రదించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో జానంపేట గ్రామ రైతులు సూరినేని సత్యనారాయణ, వెల్లంకి నర్సింహారావు, డి.సుబ్బరాజు, గంటశ్రీరామ్,సాగి నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# భారీ రవాణా వాహనాలకు టైగర్ జోన్ నుండి అనుమతి ప్రకటించాలని

- అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్ష చేస్తున్న భూమాచారి, దీక్షకు
- మద్దతు తెలిపిన మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల నరసయ్య

ఖానాపూర్ నియోజక వర్గం
జన సముద్రం న్యూస్ జూలై 23

– ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కవ్వాల్ టైగర్ రిజర్వ్ జన్నారం గుండా భారీ వాహన రాకపోకల అనుమతి ప్రకటించాలని మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షకు జన్నారం మండల ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి ముత్యాల నరసయ్య మద్దతు తెలిపారు. మంగళవారం ఏడవ రోజు మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జిల్లాలోని కవ్వాల్ టైగర్ జోన్ నుండి జన్నారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ రవాణా వాహనాల రాకపోకలు అనుమతులు ప్రకటించాలని మండల సామాజిక



కార్యకర్త శ్రీరాముల భూమాచారి, బద్రినాయక్ ఏడవ రోజు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఏడవ రోజు మండల కేంద్రంలో భారీ రవాణా వాహనాలకు అనుమతి ప్రకటించాలని దీక్షకు జన్నారం మండల ముదిరాజ్ సంఘం తరుపున మద్దతు తెలిపారు. మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి ముత్యాల నరసయ్య మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా గుడిహత్నూర్, ఇంద్రవెల్లి, ఉట్నూర్, ఖానాపూర్, కడెం నుండి జన్నారం మీదుగా దండేపల్లి, లక్షిటిపేట్, మంచిర్యాల వరకు 4 వే లైన్ కావాలని ఈ సమస్య తీర్చడంలో ప్రజా ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించి ఈ ప్రాంత ప్రజానీకానికి ఇబ్బందికరంగా ఉంటుందని వారన్నారు. టైగర్ జోన్ వల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి లేకుండా ప్రాంతాలకు రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు.

ఈ ప్రాంత సమస్యను తీర్చాలని జన్నారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న శ్రీరాముల భూమాచారి బద్రినాయక్ లకు మద్దతుగా జన్నారం మండల ముదిరాజ్ సంఘం తరపున సంఘీభావం అయన తెలిపారు. ఎస్టీ నియోజకవర్గ ఖానాపూర్ ముదిరాజులు అడవిలోని వృక్షాలకు పండ్లను కోసుకొని వచ్చి వారి జీవనం గడుపుతున్నారని ముత్యాల నరసయ్య ముదిరాజ్ తెలిపారు. స్పందించి ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని ఖానాపూర్ నియోజకవర్గం, జన్నారం గుండా భారీ రవాణా వాహనాలకు అనుమతి ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకుడు కమ్మల విజయ్ ధర్మ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల అవకతవకలపై విచారణ జరిపించండి : మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ.

జనసముద్రం న్యూస్, మణుగూరు,జులై 23.

మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కట్టవాగు, మెట్టవాగు, కోడిపుంజుల వాగు పూడిక తీత పనులలో కాంట్రా క్టర్లు నాణ్యత ప్రమా ణాల ను పట్టించుకోకుండా హడావుడి గా పనులు చేసి చేతులు దులుపు కొని, ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారని, మాజీ జెడ్పిటిసి, ఆదివాసి సంఘం రాష్ట్ర నాయకురాలు మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గా మండిపడ్డారు. వాగు పనులలో నాణ్యత ప్రమాణా లను పాటించని కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని, ప్రజాధనాన్ని కాపాడాలని కోరుతూ ఆమె మంగళవారం మున్సిపల్ కమిష నర్ ప్రసాద్ కు వినతిప త్రాన్ని అందజేశారు. అనంతరం దుర్గా మాట్లాడుతూ.. ఏజెన్సీ నియోజ కవర్గ కేంద్రమైన మణు గూరు పట్టణంలో ప్రభుత్వం కోట్లాది రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయిస్తే, అభివృద్ధి నేడు కొందరు కాంట్రాక్టులకు వరంగా మారిందని ఆరోపించా రు. కనీసం నామినేషన్ పద్ధతి ప్రకారం కాకుండా అధికార పార్టీకి చెందిన



అనునయులకే కాంట్రాక్ట్ పనులు తగ్గటం ఇక్కడ పరిపా టిగా మారిం దన్నారు. ఎలా పనులను కేటాయిస్తారని ఆమె ప్రశ్నించారు. ఓవైపు సింగరేణి సేఫ్ నిధులతో చేపట్టిన పనుల లో కూడా బినామీలుపెత్తనంచెలాయిస్తున్నారని,ఆగ్రహం వ్యక్తం చేశారు.

కోట్లాది రూపా యల ప్రభుత్వ ధనాన్ని కొల్ల గొట్టేందుకు కాంట్రాక్టుల పేరిట కొందరు పనులను దక్కించుకొని బిల్లులను పొందారని, నాసిరకం పనులతో ప్రతి సంవత్సరం ప్రజలకు వరద ముంపు కష్టాలు తప్పడం లేదన్నారు. మరోవైపు సిసి రోడ్లు పనులలో కూడా ఓ కాంట్రాక్టర్ ధన దాహం దాగి ఉందని ధ్వజ మెత్తారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ప్రజల కష్టాల ను పట్టించుకోకుండా, మండ లంలో ఓ బినామీ వివిధ పేర్లతో సీసీ రోడ్లు, అంగన్వాడి కేంద్రా లు, స్కూల్ బిల్డింగ్ పనులు ద క్కిం చుకొని చక్రం తిప్పుతున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ బినామీ కాంట్రాక్టర్ పనులపై ఐటీ డీఏ పిఓ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఫి ర్యాదు చేస్తానని తెలిపారు. వా గు పనులలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో కనీసం వరద నీరు పారని పరిస్థితి నెలకొందని, నిన్న కురి సిన కొద్దిపాటి వర్షానికే ప్రధాన రహదారులు జలమయమ య్యాయని విమర్శించారు. ఇప్ప టికైనా అధికారులు తగు చర్య లు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశా రు. లేనిచో గిరిజన ప్రజలను కూడగట్టి ప్రభుత్వ కార్యాలయం ముట్టడిస్తామని హామీ హెచ్చరించారు..

# మల్లన్నపల్లె గ్రామంలో పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా కార్యక్రమం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని మల్లన్నపల్లె గ్రామంలో గ్రామ ఇంచార్జి గుర్రం రమేష్ గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు జాడి రాజుల ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. తదుపరి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారి సహకారంతో 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమపథకాలనుఅందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్లను ప్రాధాన్యత క్రమంలో అందిస్తామన్నారు. రాబోవు రోజుల్లో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి నాయకత్వంలో మల్లన్నపల్లె గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, గొల్లె సంపత్, గాజంగి రాములు, బండారి రాజేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు,ఆత్మ ఛైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, మావురపు రాములు, పెరుమాండ్ల రవి,



పత్తిపాక నరేశ్, ఈర్ల స్వామి, గుంటి స్వరూప, రవీందర్ రెడ్డి, ఆకుల సురేష్, కనుమల్ల రాజశేఖర్, బండారి అఖిల్, కళ్యాణపు శ్రీనివాస్, పెద్ది రాజేందర్, పెద్ది శ్రీనివాస్, దుంపల ఐలెందర్, దుర్గం చరణ్, బండారి సంపత్, బండారి కృష్ణ, దుర్గం నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# క్రాప్ ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు చేయించుకోవాలి.

పుల్లల చెరువు,జులై 23, జనసముద్రం న్యూస్:

క్రాప్ ఇన్సూరెన్స్ పథకానికి ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు చెల్లించి ఇన్సూరెన్స్ పథకం కింద రైతులు నమోదు చేయించుకోవాలని ఇంచార్జి మండల వ్యవసాయాధికారి గోపికృష్ణ తెలిపారు.

మండలంలోని శతకొడు,మర్రివేముల గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.ఆయాగ్రామాల్లోని పత్తి,మొక్కజొన్న పంటలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ వ్యవసాయాధికారి గోపికృష్ణ మాట్లాడుతూ,పత్తి పంటలో వర్షం పడిన తరువాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు.కంది విత్తనాలు ఎల్ ఆర్ జి..52 మినీ కిట్స్ ప్రతి రైతు సేవాకేంద్రం లో అందుబాటు లో ఉన్నాయని ఆయన అన్నారు. మొక్క జొన్న,పత్తి పంటలో యాజమాన్య పద్ధతుల గురించి ఆయన వివరించారు.ఖరీఫ్ 2025 ఇన్సూరెన్స్ లో భాగంగా పంట కోతల ఆధారిత ఇన్సూరెన్స్ కింద కంది,నువ్వులు, మినుములు, సజ్జలు,మిరప,వరి పంటలకు,వాతావరణ ఆధారిత ఇన్సూరెన్స్ కింద పత్తి,వేరుశనగ పంటలకు ఇన్సూరెన్స్ వర్తింపబడుతుందన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన రుసుములు ఎకరానికి కంది 430 రూపాయలు,వరి కి 860 రూపాయలు, మిరప 4500రూపాయలు,మినుముకు 205 రూపాయలు, నువ్వులు 180 రూపాయలు చెల్లించి తమ పేర్లను ఇన్సూరెన్స్ పథకం కింద నమోదు చేయించు కోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి పి ఎం.కోటేశ్వరరావు నాయక్,శతకొడు ఆరేస్కె సిబ్బంది కొండా నాయక్,రైతులు పాల్గొన్నారు.

# నేడు,పోలి పిచ్చమ్మ పోలి రామిరెడ్డి జ్ఞాపకార్థం గొప్పఅన్న సంతర్పణం

ఓబులవారిపల్లి జన సముద్రం న్యూస్ జూలై 23

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ వాస్తవ్యులు పోలి. రఘురామిరెడ్డి, ఈశ్వరమ్మ దంపతుల కుమారులు మరియు కోడళ్ళు మరియు మనవళ్ళు మరియు మనవరాళ్లు

హైదరాబాద్ ప్రముఖ ఉద్యోగులు

పోలి నాగేందర్ రెడ్డి, పోలి. సుకన్య దంపతులు, పోలి పాపిరెడ్డి, భారతమ్మ దంపతులు, పోలి రవికుమార్ రెడ్డి, ప్రవీణారెడ్డి దంపతులు, ముగ్గురు త్రిమూర్తులు సోదరులు దంపతులతో కలిసి మరియు ముగ్గురు త్రిమూర్తులు వారి పిల్లలతో కలిసి త్రిమూర్తుల పిల్లలు పోలి. యోగేశ్వర్ రెడ్డి, పోలి ప్రణవ్ ఆదిత్య రెడ్డి, పోలి . పర్ణిత శ్రీ,, పోలి.నందకిషోర్ రెడ్డి, పోలి.జయశ్రీ, పోలి.నికేష్ రెడ్డి, అద్భుత అన్నదానం

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ వాస్తవ్యులు హైదరాబాద్ పట్టణం ప్రముఖ ఉద్యోగులు రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ పెద్దలు రఘురామిరెడ్డి గారి ప్రథమ కుమారుడు హైదరాబాద్ నగరం సౌమ్యుడు గొప్ప మనసున్న దానశీలుడు పోలి నాగేందర్ రెడ్డి నేడు 23/7/25 బుధవారం రోజున జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అద్భుతమైన ప్రత్యేక అన్నదానం అన్న సంతర్పణం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ డీ.ఇ.ఏ రాష్ట్ర అధ్యక్షులు, జెడియు ఎస్



జాతీయ అధ్యక్షులు పాణ్యం సుబ్రమణ్యం స్వామి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

# ఇన్నర్ వీల్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం







జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ వారి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఎస్ ఎల్ ఎన్ ఎస్కాలేజీ ఎదురుగాగల వివేరా హాల్ లో జరిగింది

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ చైర్మన్ స్వర్ణ లత విచ్చేసి కార్యక్రమన్ని జరిపించారు ప్రెసిడెంట్ గా లావణ్య, సెక్రటరీ ga వెంకమ్మ సిస్టర్, ట్రేసుర్ P స్వాతి వైస్ ప్రెసిడెంట్ drఆశ్లేష జాయింట్ సెక్రటరీ భాగ్య ISO ga సుభాషిణి ఎడిటర్ గా ఉమాదేవి ప్రమాణం చేశారు

ఈ సందర్బంగా వికలాంగుల సైకిల్ బహుకరించడం జరిగింది మరియు ఆశ వర్కర్ లకు చీరాల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది కార్యక్రమానికి dr జయశ్రీ, బండారు జయశ్రీ జ్యోతి సునీత సుమిత్ర Dr అనురాధ Dr ప్రశాంతి మరియు రోటరీ , రెడ్ క్రాస్ సభ్యులు రెడీక్రాస్ వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ డైరెక్టర్ ఎస్పి ఉపేంద్ర Spస్పందన బలరాం రెడ్డి హమీద్ పాల్గొన్నారు

# శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో ఆపరేషన్ సింధూర్ పై ప్రదర్శన

## -ముఖ్యఅతిథిగా కోకల్నల్ విభాస్ గుప్తా





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.23)
జనసముద్రం న్యూస్ పోచారం:-

2017ఎ25 శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జరిగిన ఆపరేషన్ సింధూర్ పై ప్రదర్శనలో 2(టి) బిఎన్ ఎన్ సి సి నుంచి కోకల్నల్ విభాస్ గుప్త ఏవో మజ్ అంకిత్ ముఖ్య అధిదులుగా రావటం జరిగింది.

ఈకార్యక్రమంలోభాగంగాకళాశాలలుప్రధానోపాధ్యాయు లు టి.సిహెచ్ శివారెడ్డి,ఎల్ టి.ప్రవీణ్ అత్తోట ఇతర కళాశాల,పాఠశాలలు.పి.ఐ. స్టాఫ్ సహితం పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏవో మజ్ అంకిత్ జ్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ అనేది మన భారత సైన్యం నిర్వహించిన ఒక ప్రతీకారాత్మక,వ్యూహాత్మక సైనిక దాడి అని తెలిపారు.అందులో మన భారతసైన్యం, వాయిసేన,నావికాదళం మూడు విభాగాలుగా ఎల పని చేసాయి అని క్యాడెట్లకు తెలిపారు.ముఖ్య అతిథి కోకల్నల్ విభాస్ గుప్తా మాట్లాడుతూ దేశ రక్షణ అనేది ప్రతి ఒక్క భారత దేశ పౌరుని బాధ్యత అని తెలుపుతూ దేశాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత రక్షించడమే కాకుండా, దాని యొక్క అభివృద్ధికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి అని తెలిపారు.కళాశాల మరియ పాఠశాల ఏ ఎన్ లు సహితం ఆపరేషన్ సింధూర్ పై జరిగిన ఈ ప్రదర్శన గురించి వారి యొక్క ఆలోచన విధా నాలను తెలిపారు.

# నేడు స్కూళ్లు, కాలేజీల బందుకు టిఎన్ఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు


బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం ప్రతినిధి, జులై 23:

2025 జులై 23న రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు కాలేజీల బందుకు ఏఐఎస్ఎఫ్, ఎస్ ఎఫ్ ఐ, పిడిఎస్ యు, టి ఎన్ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి. ప్రభుత్వ స్కూళ్ల, కాలేజీల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీల్లో ఫీజుల నియంత్రణ, విద్యాశాఖ మంత్రి నియామకం, టీచర్, ఎం ఈ ఓ, డి ఈ ఓ పోస్టుల భర్తీ, పెండింగ్ స్కాలర్ షిప్ విడుదల, ఉచిత బస్సు పాస్, జూ. కాలేజీలో మధ్యాహ్నం భోజనం వంటివి నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బందు చేపట్టనున్నాయి. ఈ కార్యక్రమానికి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అందరీ నీ, తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ బోనకల్ మండల అధ్యక్షులు బంధం అనిల్ కుమార్, ఉదయం 9 గంటలకు బోనకల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయానికివచ్చి

ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు.

# నీట మునిగిన పత్తి పంట, వరినారులు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి, జూలై 23:





మండలంలోని చిన్నబీరవల్లి వద్ద ఉన్న వాగ ఉప్పొంగుతోందని స్థానికులు తెలిపారు. వరద ప్రవాహానికి వాగు పై నుంచి నీరు వెళ్తుండడంతో రాకపోకలను అధికారులు నిలిపివేశారు. అటు పక్కనే ఉన్న పొలాల్లోకి వరద నీరు ప్రవహిస్తుండడంతో వరి, పత్తి పంటలు కొట్టుకుపోయాయి. వాహనదారులు వాగును దాటే ప్రయత్నం చేస్తూ ప్రమాదాలు గురి కావద్దని అధికారులు సూచించారు.

# బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు – ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 23)

బషీరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి సంబంధించిన 595 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అనంతరం 11 మంది లబ్ధిదారులకు 11,01,276/- విలువ గల కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీఎంఆర్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం ఎన్నో రోజుల నుండి ఎదురుచూశారనీ అన్నారు.మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మీ దగ్గరకే వచ్చి రేషన్ కార్డుల మంజూరు పత్రాలను అందిస్తున్నామని అన్నారు.రేషన్ కార్డుల జారీ నిరంతరం ప్రక్రియ,అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సుచించారు.సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు.రాష్ట్రంలో పేదోడు సన్నబువ్వ తినాలనే సంకల్పంతో,రేషన్‌కార్డుద్వారాసన్నబియ్యంఅందిస్తున్నామ ని తేలిపారు.

గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు.బషీరాబాద్ లో ప్రజారోగ్యం బాగుండాలని30పడకలఆస్పత్రినిమంజూరుచేయించానని అన్నారు.నియోజకవర్గంలోనే బషీరాబాద్ మండలంకు ఎక్కువనిధులు మంజూరు చేశానని తేలిపారు.

మండలంను 300 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.గతంలో కాలేజీకి జీవోలు ఇచ్చారు కానీ,ఏమి చేయలేదనీ అన్నారు.మేము అధికారంలోకి వచ్చాక జూనియర్‌కాలేజీకిమౌలికసదుపాయాలు కల్పించాం, తరగతులు ప్రారంభమయ్యాయని తేలిపారు.దాదాపు 300 మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా భూమిలేని వారికి నెలకు రూ.1000 ఇస్తున్నామని అన్నారు.త్వరలో పెన్షన్ మహిళలకు2500 ఇస్తామని తేలిపారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండల ప్రజాప్రతినిధులు వెంకట్ రాంరెడ్డి,అజయ్ ప్రసాద్, అధికారులు,మండల,గ్రామ నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు..

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## చర్లపల్లి సీపేట్ క్యాంపస్ ను సందర్శించిన కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ,(జులై.23)జనసముద్రం న్యూస్

చర్లపల్లి డివిజన్ లో సీపేట్ హైదరాబాద్ క్యాంపస్ మరియుహాస్టల్నుమంగళవారంసందర్శించినజీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు,చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అనంతరం కార్పొరేటర్ అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు,సౌకర్యాలను పరిశీలించారు. శిక్షణార్థులతోసమావేశమైవారిఅభిప్రాయాలనుతెలుసుకున్నారు.బిసి మరియు ఎస్సీ కార్పొరేషన్ల చే స్పాన్సర్ చేయబడిన నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య అభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని అందిస్తున్న సీపేట్ యొక్క సేవలను కార్పొరేటర్ ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో సిపేట్ ప్రిన్సిపల్ డైరెక్టర్ అండ్ హెడ్ బి. రవి,మేనేజర్ అండ్



స్కిల్ హెడ్ బి. శ్రీకర్,మేనేజర్ అండ్ ట్రైనింగ్ హెడ్ డి.ఆంజనేయ శర్మ మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా సాగుతున్న ఉప్పల్ కురుమ సంఘం భవన నిర్మాణ పనులు

## -పనులు పరిశీలించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, (జులై.23) జనసముద్రం న్యూస్

ఉప్పల్ లోని భారత్ నగర్ లో రూ.30 లక్షలతో చేపడుతున్న ఉప్పల్ కురుమ సంఘం రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి.ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్ రెడ్డి,పరమేశ్వర్ రెడ్డి, మంగళవారం రోజున పనులను ఉప్పల్ కురుమ సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు.పనులను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ,అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ,వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ,బట్కిరి దాను సాగర్,జనరల్ సెక్రెటరీ ఎర్ర శ్రీనివాస్ కురుమ,బండ సురేష్ కురుమ, కరికేమహేష్ కురుమ,బట్కిరి కుమార్ కురుమ తదితరులు



పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని కలిసిన నూతన ఎస్ఐలు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (జూలై 23)

ఇటీవలే నూతనంగా నియమితులైన ఎస్ఐ లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలిపారు

ఎమ్మెల్యే ను కలిసిన వారిలో తాండూరు రూరల్ సీఐ నగేష్,కరణ్ కోట్ ఎస్ఐ రాథోడ్ వినోద్,యాలాల్ ఎస్ఐ విఠల్,బషీరాబాద్ ఎస్ఐ నూమాన్ అలీ,పెద్దేముల్ ఎస్ఐ వేణు కుమార్ ఉన్నారు.

## మాచర్ల పట్టణంలోని వడ్డెర బస్తి సచివాలయం నందు జరిగిన జీరో పిఫోర్ కార్యక్రమం





జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 23

ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు చేపట్టిన జీరో పి ఫోర్ కార్యక్రమం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనతో మాచర్ల పట్టణంలోని వడ్డెర బస్తి సచివాలయం నందు మంగళవారం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాచర్ల మున్సిపల్ కమిషనర్, ఎక్స్ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు,దేరంగుల దాసరయ్య పాల్గొనడం జరిగింది.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డీఈవో

ఒంటిమిట్ట ,జనసముద్రం న్యూస్ ,జూలై 23:

ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం జిల్లా పరిషత్ హై స్కూల్ ను కడప డీఈవో శంసుద్దీన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు సందర్భంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నభోజనాన్నిపరిశీలించారు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య హెడ్మాస్టర్ అంబేద్కర్ పాల్గొన్నారు



## మాచర్ల టౌన్ 3వ వార్డు లో జరిగిన "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ కార్యక్రమం"





జనసముద్రంన్యూస్, మాచర్ల, జూలై 23

మాచర్ల పట్టణం లోని 22-7-2025 మంగళవారం సాయంత్రం 3వ వార్డులో "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి టిడిపి" కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమం మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలతో ,మాచర్ల పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు ఆదేశాల మేరకు జరిగింది. ఈ కార్యక్రమంలో 79వ బూత్ ఇంచార్జ్ ఉప్పుతోళ్ల పిచ్చయ్య, టీడీపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## జలమయమైన కారంపూడి

- వర్షపు నీటితో నిండిన కాలువలు
- శుభ్రం చేయించిన ఎస్పిఆర్ కృష్ణ

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జూలై 23:

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో కురిసిన వర్షం కారణంగా కాలువలు వర్షం నీరుతో నిండిపోవడంతో ఆర్యవైశ్య టిడిపి సీనియర్ నాయకులు ఎస్పిఆర్ కృష్ణ దగ్గర ఉండి కాలువల్లో పేరుకుపోయిన చెత్తా చెదారాలను తీపించి నీళ్లు పోయే విధంగా సహాయక చర్యలు చేపట్టారు.



## గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేసిన గంటపల్లి జీవరత్నం ( హెచ్ జి - 73) రిటైర్మెంట్ అయిన సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ సన్మాన.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.23.

గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేసిన గంటపల్లి జీవరత్నం ( హెచ్ జి - 73) రిటైర్మెంట్ అయిన సందర్భంగా గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించినారు

గంటపల్లి జీవరత్నం హెూంగార్డు మచిలీపట్నం పోలీస్ శాఖ నందు హెూంగార్డ్ విభాగంలో 1984 సంవత్సరంలో హెూంగార్డుగా జాయిన్ అయినారు. అప్పటి నుండి మంచి నిబద్ధతతో, క్రమశిక్షణతో పోలీస్డిపార్ట్మెంట్లోహెూంగార్డుగాసేవలందిస్తున్నారు. ఆయన కృష్ణాజిల్లా గుడివాడ, మచిలీపట్నం, పామర్రు, చల్లపల్లి, కూచిపూడి, జగ్గయ్యపేట స్టీల్ ప్లాంట్, మరియు గుడివాడ వన్ టౌన్, గుడివాడ టూటౌన్తదితరపోలీస్స్టేషన్లుయందుహెూంగార్డుగా సేవలందిస్తూ ప్రస్తుతం గత మూడు సంవత్సరాల



నుండి గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా పనిచేయుచున్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం హెూంగార్డ్ శాఖలో ప్రస్తుతం ప్లాటూన్ కమాండర్ గా ఉంటూ 40 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకుని పదవీ విరమణ చేసినారు.

గంటపల్లిజీవరత్నం 18- 7- 1965 సంవత్సరంలో జన్మించినారు, వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె సంతానం కలరు, ప్రస్తుతం వీరు పామర్రు లో నివాసము ఉంటూ గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పనిచేయుచున్నారు.

ఈరోజు గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పి నాగరాజు గంటపల్లి జీవరత్నం రిటైర్మెంట్ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరి సమక్షంలో వారికి ఘన సత్కారం చేసినారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్ఐ వి భాగ్యవతి, స్టేషన్రైటర్కె.శ్రీనివాస్,హెడ్కానిస్టేబుల్స్ రామకృష్ణ, వీరాస్వామి, రామచంద్రరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది అందరూ పాల్గొని ఈరోజు పదవి విరమణ చెందిన గంటపల్లి జీవరత్నం పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేసి ఆయన్ని పూర్తి ఆరోగ్యంతో నిండు నూరేళ్లు జీవించాలని కోరుతూ వారికి అభినందనలు తెలియజేయనున్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో వైద్య మరియు విద్య శాఖల పాత్ర కీలకం

- జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు
ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోంది.
- ఏఎస్పి వెంకటాద్రి




రాయచోటి, జనసముద్రం న్యూస్ జూలై 23

మాదకద్రవ్యాల నిర్మూలనలో వైద్య మరియు విద్య శాఖల పాత్ర కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదనరావు పేర్కొన్నారు.

మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాయచోటి ఏ ఎస్ పి వెంకటాద్రితో కలిసి రెవెన్యూ, విద్య, వైద్య, ఎక్సైజ్, తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు సమాజానికి చీడపురుగువంటివని వీటిని వాడకాన్ని సమూలంగా నివారిస్తేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. పోలీస్ రెవెన్యూ ఎక్సైజ్ వైద్య విద్య తదితర శాఖల సమన్వయంతోనే మాదకద్రవ్యాలను నిర్మూలించవచ్చన్నారు. కఠిన చర్యలు లేకుంటే దీనిని అరికట్టడం సాధ్యం కాదని రాయచోటి ఏ ఎస్ పి కి సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధకానికి వైద్య శాఖ చేపట్టిన కార్యక్రమాల మీద ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసి చూపించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వాడకానికి వ్యసనపరులైన వారు ముందుగా వైద్యుల దగ్గరికి వస్తారని, అటువంటి వారి సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. జిల్లాలో వాడుతున్న మాదకద్రవ్యాలు ఏవి, అవి ఎక్కడ అమ్ముతున్నారో జిల్లా వ్యాప్తంగా తనిఖీ నిర్వహించి తెలుసుకోవాలని జిల్లా డ్రగ్స్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ తదితర కళాశాలలో తప్పనిసరిగా మాదకద్రవ్యాల నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరును ప్రతి నెల పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

రాయచోటి ఏ ఎస్ పి మాట్లాడుతూ....

గౌరవ విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాలలు కళాశాలల చుట్టూ 100 మీటర్ల దూరం వరకు సిగరెట్లు గంజాయి వంటి మాదకద్రవ్యాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకునే విధంగా ఆదేశాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈగల్ క్లబ్స్ ఏర్పాటు ద్వారా డ్రగ్స్ నియంత్రణకుచాలా చర్యలు చేపట్టిందన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని కోణాలలో చర్యలుచేపడుతున్నామని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, రెవెన్యూశాఖ,అటవీశాఖ, వైద్య, విద్య, ఏపీఎస్ఆర్టీసీ తదితరఅన్నిశాఖలసమన్వయంతోనే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం రవాణా తదితర అంశాలపై సమాచారం ఇచ్చేందుకు 14500, 7382296118 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఈ నెంబర్లకు సమాచారం ఇచ్చిన వారి వివరాలను ఎవరికి చెప్పమని, నిర్భయంగా మాదకద్రవ్యాల వాడకం రవాణా తదితర అంశాలపై సమాచారాన్ని ఇవ్వాలని పేర్కొన్నారు.

జిల్లా ఎక్సైజ్ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ.. .. పోలీస్ శాఖ మరియు ఈగల్ వ్యవస్థలతో సమన్వయం చేసుకొని మాదకద్రవ్యాలు అమ్ముతున్న ప్రదేశాలలోఎప్పటికప్పుడుతనిఖీలునిర్వహిస్తున్నామని రెండవమరియునాలుగవ శనివారాలలో పాఠశాలలు మరియు కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ, పోలీస్, విద్య, వైద్య తదితరశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీలో ఉన్న సమస్యల పట్ల మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం

## -షేక్.రియాజ్ అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు

యాదాద్రిభువనగిరి జిల్లా, (జులై.23)జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ సమస్యలకు నిలయంగా మారుతుంది మూడు వార్డుల కలయిక ఉన్న ఈ అర్బన్ కాలనీ అనేక రకాలైన సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారు ఎన్నోసార్లు అధికారులకు నాయకులకు నోటీసులు ఇచ్చిన ఇప్పటివరకు పట్టించుకున్నది లేదు ఆసియా ఖండంలోని అతిపెద్దది అయిన అర్బన్ కాలనీలో రోజు వారి సమస్యలు కూడా పట్టించుకోవడం లేదు.భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ మూడు వార్డులకు సంబంధించిన మొదటి వార్డు 15వ వార్డు 16 వార్డుకి సంబంధించిన స్మశాన వాటిక ప్రహరీ గోడను నిర్మించాలని అర్బన్ కాలనీ మొదటి వార్డులో ఎత్తయిన ప్రదేశాలకు నీళ్లు రాకపోవడం వల్ల ప్రజలు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు.35 సంవత్సరాలు చరిత్ర గల



అర్బన్ కాలనీలో ఇప్పటివరకు కనీస మోరీలు లేని పరిస్థితి ఉంది.అర్బన్ కాలనీ మొదటి వార్డులో వెళ్లే రోడ్డు మార్గం డ్యామేజ్ రోడ్డు ఉండడంవల్ల వర్షాకాలంలో నీళ్లు నిలువ ఉండి ప్రజలకు రాకపోకలు ఇబ్బందిగా మారుతుంది.అర్బన్ కాలనీ మొదటి వార్డులో అనేక చోట్ల ప్రభుత్వ స్థలాల నిరుపయోగంగా ఉండి పిచ్చి చెట్లు పెరిగి స్థానిక ఇళ్లల్లో పాములు తేలు దోమలు అనేక రకాలైన కీటకాలు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నాయి.

ఈ కాళీ స్థలాలలో క్రీడా ప్రాంగణాలు పార్కులు ఏర్పాటుచేసి ప్రజలకు మంచి వాతావరణాన్ని ఏర్పాటుచేయాలి.అర్బన్కాలనీ పందుల పెంపకానికి అడ్డాగా మారుతుంది.అర్బన్ పల్లిలో ఇడ్ల మధ్యలో పందుల పెంపకం జరుగుతుంది.మరియు అర్బన్ కాలనీలోకుక్కలకు కారువేలేదు.కుక్కలు విపరీతంగా పెరిగి ప్రజల మీద దాడి చేసి హాని చేసే పరిస్థితి ఉంది.అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన పట్టించుకోవడం లేదు.ఇట్టి సమస్యలను దృష్టిలో పెట్టుకొని అర్బన్ కాలనీ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కోట సందీప్,ఎండి సాజిద్, తాళ్లపల్లి హరీష్ కుమార్,ఎండి సోహెల్ తదితులు పాల్గొన్నారు.

RNI:APTEL/2021/16151

జనసముద్రం న్యూస్

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం

Telugu Daily

जनासमुद्रम न्यूस Janasamudram News జన సముద్రం న్యూస్

విలేఖరులు కావలెను

జనసముద్రం న్యూస్ పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..

www.janasamudram.com

www.epaper.janasamudram.com

సంప్రదించండి..9494184136

# పామిడిలో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమం

## -హాజరైన వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే వైవిఆర్,పామిడి వైసిపి సీనియర్ నాయకులు

**జనసముద్రం న్యూస్ జూలై 23 ( పామిడి)**

పామిడిలో వైసీపీ సమన్వయకర్త వై.వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో'బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ' కార్యక్రమం.. ముఖ్య అతిథిగా హాజరైన వైసీపీ అనంతపురంజిల్లాఅధ్యక్షులుఅనంత వెంకటరామిరెడ్డి , వైస్సార్సీపీ ఆర్గనైజేషన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి , టౌన్ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్ రెడ్డి , మండల కన్వీనర్ రామకృష్ణ నాయక్ ఏడాదిగా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన నాయకులు.. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పోస్టర్లు ఆవిష్కరణ ఎన్నికల సమయంలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారు. ఏడాది గడిచినా హామీలను అమలు చేయలేదు.

చంద్రబాబు ఏ ఎండకు ఆ గొడుగు పట్టేరకం. ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట.

చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజలు మోసపోతూనే ఉన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ఏడాది కాలంలో ఒక్క హామీని అమలు చేయలేదు.

సంవత్సర కాలంలో ఈ ప్రభుత్వం ప్రజలకు రూ.81 వేల కోట్లు బాకీ పడింది.

ప్రజల పక్షాన వైసీపీ పోరాటం చేయడం వల్ల తల్లికి వందనం పథకాన్ని అరకొరగా అందించారు. ఇంకా లక్షలాది మందికి పథకం అందలేదు.

2024-25 సంవత్సరంలో తల్లికి వందనంను చంద్రబాబు ఎగ్గొట్టారు.

రైతుకు ఆర్థిక సాయం అందించాలని కోరితే 'మోదీ ఇస్తేనే' నేను ఇస్తానని చంద్రబాబు అంటున్నాడు.

నిరుద్యోగులకు రూ.3 వేలు నిరుద్యోగ భృతి అందలేదు. 18 ఏళ్లు నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని ఇవ్వలేదు.

భవిష్యత్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తే రాజు..వాళ్లుచెప్పిందేజరుగుతుంది.ఇదిజగన్ మాట.

ఎమ్మెల్యే ఎన్నికలకు ఇంకా నాలుగేళ్లు ఉన్నాయి. గతంలో ఎన్నికలకు ఏడాది ముందు మాత్రమే టీడీపీ నాయకులు బయటకు వచ్చారు. కానీ మనం ప్రజల తరఫున ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలు చేశాం. రాజకీయ పార్టీ గానీ, రాజకీయ నాయకులు, కార్యకర్తలు గానీ అధికారం కోసం మాత్రమే కాదు.. సమాజ అభ్యున్నతి కోసం పని చేయాలి. అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా మనం





ఉండాలి.

వైఎస్ జగన్ సీఎంగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీమహిళలకు ఏటా రూ.17500 ఇచ్చాం.

గత ఎన్నికల సమయంలో 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రూ.4 వేలు పింఛన్ ఇస్తామని చెప్పినా చంద్రబాబు ఇవ్వలేదు.

చంద్రబాబు మోసాల వల్ల ఎంత నష్టం జరిగిందో ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలి.

గ్రామ స్థాయిలోని ప్రతి నాయకుడు, కార్యకర్త, ప్రజాప్రతినిధులు 'రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో' కార్యక్రమంలో పాల్గొనాలి. క్యూ ఆర్ కోడ్‌తో ప్రజలను చైతన్యవంతుల్ని చేయాలి.

ఏడాదిలోనే కూటమి ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లుఅప్పు చేసింది. ఆ డబ్బులు ఎక్కడకు వెళ్లాయి? గతంలో వైఎస్ జగన్ నవరత్నాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందించారు. ప్రతి పైసా ప్రజలకు పారదర్శకంగా చేరింది.

చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి దారుణంగా ఉంది. ప్రకృతి సహకరించడం లేదు. వర్షాలు కురవడం లేదు.కూటమి ప్రభుత్వం రైతులతో చెలగాటం ఆడుతోంది. గత ఏడాదికి సంబంధించిఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ ఇవ్వలేదు. పంటల బీమా ప్రీమియం 60 శాత మంది రైతులు కట్టలేదు. జగన్ హయాంలో ప్రభుత్వమే ఉచిత బీమా అందించింది.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైఎస్ హయాంలో 18 లక్షల ఎకరాల్లో పంటలు సాగు అయ్యేవి. ఆ తర్వాత క్రమంగా 13 లక్షల ఎకరాలకు తగ్గింది. కానీ ఇప్పుడు 48 వేల ఎకరాల్లో మాత్రమే విత్తనం వేశారు. పరిస్థితి దారుణంగా ఉన్నా మంత్రులు, ఎమ్మెల్యేలు పట్టించుకోవడం లేదు,ప్రజాప్రతినిధులు ఇసుక, మట్టి, మద్యం అమ్ముకుందాం అనే రీతిలో ఉన్నారు.

గత ఎన్నికల్లో 10 కోట్లు పెట్టాను? రూ.20 కోట్లు పెట్టాను అంటూ విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్నారు.

ఎమ్మెల్యేలు నియోజకవర్గాల్లో ప్రత్యేక రాజ్యాంగాన్ని నడుపుతున్నారు. అధికారులను చెప్పుచేతుల్లో పెట్టుకుంటున్నారు. ప్రశ్నిస్తే రైలు పట్టాలపై పడుకోబెడతానని బెదిరిస్తున్న పరిస్థితి ఇక్కడుంది. ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడదాం. మనలో అభిప్రాయ భేదాలు ఉంటే పక్కన పెట్టండి. గత ఎన్నికల్లో మన ఓడిపోయామంటే అందులో మన తప్పులూ ఉన్నాయి. మళ్లీ అలాంటివి పునరావృతం కాకూడదు. ఐకమత్యంతో వెళ్దాం. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పుదాం.ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి. ఇక ఆరు నెలలు మాత్రమే ఉంది. అందుకే వైసీపీ నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేయాలని టీడీపీ కుట్ర చేస్తోంది. వాటిని గట్టిగా ఎదుర్కొందాం.

ఇప్పటికే జగన్ చుట్టూ ఉన్న అధికారులు, నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారు. మాజీ మంత్రులను అరెస్ట్ చేస్తున్నారు.

రాష్ట్రంలోచంద్రబాబునియంత పాలన సాగిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో మనమంతా ఎదుర్కొందాం. కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా మేం ముందుంటాం.

సోషల్ మీడియాలో అందరూ యాక్టివ్‌గా ఉండాలి.

# ఎఫ్.ఐ.ఆర్. మరియు న్యాయ సహాయము

## ప్రథమ సమాచార నివేదిక అనగా నేమి?

**జనసముద్రం న్యూస్ జూలై 23**

ఒక గుర్తింపదగిన నేరం లేదా తీవ్రమైన నేరం జరిగిన విషయాన్ని బాధితుడు గాని మరెవరైనా గాని నేరపరిశోధన కొరకు పోలీసు వారికి ఇచ్చిన సమాచారము మేరకు పోలీసు అధికారి వ్రాసుకునే నివేదిక. ఇది నేరానికి సంబంధించి మొట్టమొదట పోలీసులకు అందినటువంటి సమాచారము. ఏదైనా నేరానికి సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని ఎవరైనా నోటి మాట ద్వారా గాని, వ్రాతపూర్వకంగా గాని పోలీసు వారికి ఇవ్వవచ్చును. నోటి మాట ద్వారా ప్రథమ సమాచారం ఇచ్చినట్లయితే దానిని తిరిగి వ్రాతపూర్వకంగా తీసుకోవలసిన బాధ్యతను పోలీసువారు కల్గి ఉన్నారు. టెలిఫోన్ ద్వారా కూడా నేరం జరిగిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయవచ్చును.

**ప్రథమ సమాచార నివేదిక ప్రాముఖ్యత**

ఈ ప్రాథమిక సమాచార నివేదిక, చట్టపరముగా ప్రాముఖ్యత, గుర్తింపు కలిగి ఉంది. ప్రాథమిక లేదా ప్రథమ సమాచారము ఆధారంగానే నేర పరిశోధన మరియు విచారణను పోలీసు వారు ప్రారంభిస్తారు. ఈ ప్రథమ సమాచార సారాంశాన్ని ప్రభుత్వం నిర్ణయించిన రీతిలో నిర్వహించే ఒక పుస్తకం (రిజిస్టర్)లో నమోదు చేయడం ద్వారా పోలీసు వారు కేసు రిజిస్టర్ చేసి నంబర్ ఇవ్వడం జరుగుతుంది. దానినే ఎఫ్.ఐ.ఆర్. నంబర్ పరిగణిస్తారు. ఇది నేరానికి సంబంధించిన మొట్టమొదటి చట్టబద్ధమైన పత్రం. "నేరం ఎవరు చేశారు, ఎప్పుడు, ఎక్కడ ఏ సమయంలో ఎలా చేశారు" వంటి ప్రథమ మరియు ప్రాథమిక సమాచారం సదరు నివేదికలో పొందుపరుస్తారు.

**ప్రథమ సమాచార పత్రాన్ని ఎవరు ఇవ్వవచ్చు**

ఒక గుర్తింపదగిన అంటే తీవ్రమైన నేరం జరిగిన విషయాన్ని పోలీసులకు నోటి మాట ద్వారా గాని వ్రాత పూర్వకంగా గాని తెలియజేయడం ద్వారా ఎవరయినా ప్రథమ సమాచారాన్ని ఇవ్వవచ్చును. ఆ విధంగా నేరాన్ని నమోదు చేయించవచ్చు. కేవలం బాధితులు మాత్రమే ప్రథమ సమాచారం ఇవ్వవలసిన అవసరం లేదు. ఒక తీవ్రమైన అంటే గుర్తింపదగిన నేరం జరిగినట్లు పోలీస్ అధికారికి స్వయంగా తెలిసినా కూడా తానే స్వయంగా ప్రథమ సమాచారాన్ని నమోదు చేస్తూ కూడా రిజిస్టర్ చేయవచ్చును. మీరు కూడా సమాచారం ఇవ్వడం ద్వారా ఎఫ్.ఐ.ఆర్.ను ఈ సందర్భాలలో దాఖలు చేయవచ్చు. మీరు బాధితులైనప్పుడు లేదా నేరం జరిగిన విషయం మీకు నిర్దిష్టంగా తెలిసినప్పుడు లేదా నేరం జరగటాన్ని మీరు చూసినప్పుడు

**ప్రథమ సమాచార నివేదిక నమోదుకు సంబంధించిన నిబంధనలు**

సెక్షన్ 154 CrPC నేర విచారణ ప్రక్రియ స్మృతిలో ఈ క్రింది నిబంధనలు తెలియజేయడమైనది. అవి నేరం జరిగిన సమాచారాన్ని బాధితుడు గాని లేదా మరెవరయినా గాని పోలీసులకు ఇవ్వవచ్చును. ప్రథమ సమాచారాన్ని పోలీసులు వ్రాత పూర్వకంగా తీసుకొని దానిని చదివి వినిపించి అట్టి సమాచారం ఇచ్చిన వ్యక్తి సంతకం తీసుకోవాలి. దీనికి సంబంధించి మీరు పోలీసులకు డిమాండు చేయు హక్కును కల్గియున్నారు. మీరు ఇచ్చిన సమాచారం వ్రాతపూర్వకంగా తీసుకున్న తరువాత మీకు దాన్ని చదివి వినిపించినప్పుడు మీరు చెప్పినది చెప్పినట్లు ఉన్నప్పుడు సంతకం చేయవలసిన బాధ్యత మీపై ఉన్నది. చదువు రాని వారైతే ఎడమ చేతి బ్రొటన వేలి ముద్రను వేయవలసి ఉన్నది. ప్రథమ సమాచార నివేదిక యొక్క ప్రతిని, మీరు ప్రథమ సమాచారాన్ని ఇచ్చినట్లయితే ఉచితంగా పొందగల హక్కును మీరు కల్గి ఉన్నారు. కావున మీరు ప్రథమ సమాచార ప్రతి (కాపీ)ని తీసుకోవడం మర్చిపోవద్దు.

**ప్రథమ సమాచార పత్రములో ఉండవలసిన అంశములు**

మీ పేరు మరియు అడ్రస్ మీరు తెలియజేయు నేరము, జరిగిన సమయము, తేది మరియు ప్రాంతము పేరు నేరం జరిగిన విధానానికి సంబంధించిన, నిజమైన మరియు నిర్దిష్టమైన అంశములు. తెలిసిన వ్యక్తులైతే నేరము చేసిన వ్యక్తుల పేర్లు వారి ఆనవాళ్ళు మరియు అడ్రస్ మెదలగు విషయాలు. నేరం జరిగినప్పుడు చూసిన వ్యక్తుల పేర్లు.

**మీరు ప్రథమ సమాచార నివేదికకు సంబంధించి చేయకూడని విషయాలు:**

ఎట్టి పరిస్థితులలో కూడ తప్పుడు సమాచారం గాని లేదా తప్పుడు ఫిర్యాదు గాని ఇవ్వకూడదు. అలా చేయడం భారత శిక్షాస్మృతి ప్రకారం శిక్షింపదగిన నేరం. జరిగిన వాస్తవాలను వక్రీకరించడం గాని లేదా అతిగా ఎక్కువ చేసి తెలియజేయడం గాని



చేయకూడదు. అసమగ్రమైన మరియు నిర్దిష్టత లేని సమాచారాన్ని ఇవ్వకూడదు.

**పోలీసులు ప్రథమ సమాచారాన్ని నమోదు చేసుకొనుటకు నిరాకరిస్తే మీరు ఏమి చేయాలి**

జిల్లా పోలీస్ సూపరింటెండెంటు గారిని గాని లేదా ఆ పై అధికారులను గాని కలిసి నేర రిజిస్ట్రేషన్ నిరాకరణ విషయాన్ని వారి దృష్టికి తేవాలి. లేదా వ్రాత పూర్వకంగా నేర నమోదు నిరాకరణ విషయాన్ని తెలియజేస్తూ నేర సమాచారాన్ని జిల్లా పోలీసు సూపరింటెండెంటుకు లేదా ఆ పై అధికారులకు పోస్టు ద్వారా తెలియజేసినట్లయితే జిల్లా పోలీసు అధికారి తనంతట తాను గాని లేదా ఇతర పోలీసు అధికారి చేతగాని నేర విచారణ జరిపించి ఆ ఫలితాన్ని మీకు తెలియ చేయవలసిన బాధ్యతను చట్టపరంగా కల్గివున్నాడు. లేదా మీరు మీ పరిధిలోని మేజిస్ట్రేటు కోర్టులో ప్రైవేటు కంప్లైంట్ దాఖలు చేయటం ద్వారా నిందితులపై చర్య తీసుకోవచ్చును. అంతే కాకుండా మీ దగ్గరలోని మండలన్యాయ సేవాధికార కమిటికి గాని లేదా జిల్లా కోర్టులో గల జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు గాని లేదా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థకు (న్యాయ సేవా సదన్, సివిల్ కోర్టు భవనములు, పురానీ హవేలీ, హైదరాబాద్- 500 002) గాని ఫిర్యాదు చేయవచ్చును.

**నందిగామ నరేందర్, ఎం.ఏ., ఎల్ఎల్.బీ.**
**లీగల్ ఎయిడ్ కాంట్రిబ్యూటర్**
**లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కార్యాలయం**
**రంగారెడ్డి జిల్లా, ఎల్.బీ.నగర్**
**9989003647**

# 14వ వార్డు లో జరిగిన జీరో పి ఫోర్ కార్యక్రమం






**జనసముద్రంన్యూస్, జూలై 23**

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన జీరోపిఫోర్‌కార్యక్రమంమాచర్లశాసనసభ్యులుసూచనతో మాచర్ల పట్టణంలోని 14వ వార్డులో మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్నవెంకట్రామిరెడ్డి,యాగంటిమల్లికార్జునరావు (Ex.మార్కెట్ యార్డ్ చైర్మన్),బండ్ల బ్రహ్మం , పులుసు రఘు పాల్గొని వార్డు లో నివసిస్తున్న ప్రజల సమస్యల్ని అడిగి తెలుసుకోవటం జరిగింది.

# జీకే సినీప్లెక్స్ సినిమా హాలు ప్రారంభించిన గుత్తా సుఖేందర్ రెడ్డి, కుందూరు జానారెడ్డి. దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్





**జనసముద్రం న్యూస్ జులై 23 నల్గొండ జిల్లా. కొండమల్లేపల్లి**

దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రం విష్ణు కాంప్లెక్స్ లో నూతనంగా నిర్మించిన మల్టీప్లెక్స్ సినిమా హాలు ప్రారంభించిన తెలంగాణ శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి , మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్

ఈకార్యక్రమంలోప్రజాప్రతినిధులు,మాజీప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్‌పార్టీనాయకులుపలువురుపాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు

**జమ్మికుంట జనసముద్రం న్యూస్ జూలై 23**

జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు గాజంగిఅఖిల్‌నానమ్మగాజంగిలక్ష్మిదశదిన కార్యక్రమంలో భాగంగా వారి కుటుంబసభ్యులైన గాజంగి సంపత్, వెంకటేష్, వీరాస్వామి, అఖిల్ లను రాష్ట్ర పద్మశాలి సంఘం నాయకులు కలిసి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సంగెం సత్యనారాయణ,రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్,బిసి ఆజాద్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, కాంగ్రెస్ నాయకులు మహాత్మ జ్యోతిబాపూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లిచంద్రశేఖర్, పాత్రికేయులు జూపాక శివమణి,



టి ఆర్ ఎస్ నాయకులు గూట్ల మల్లికార్జున తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కూలిన ఇల్లు





**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పెద్దేముల్ జూలై 23)**

పెద్దేముల్ మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దేముల్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ ఇల్లు కూలింది.భాదితుడు శ్రీనివాస్ ఆవేదనను వ్యక్త పరుస్తూ ప్రభుత్వం మా కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లును కేటాయించి ఆదుకోవాలనీ కోరాడు.

# చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**
**- చొప్పదండి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యే**
**- నిధుల మంజూరుకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**



**చొప్పదండి(జనసముద్రం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యేమేడిపల్లి సత్యం మంగళవారం హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్‌లోఉన్న పలు అభివృద్ధి పనులకు సంబంధించిన విషయాలను గురించి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే సత్యం చర్చించారు. ఉత్తర తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. చొప్పదండి నియోజకవర్గం వరప్రదాయనిగా ఉన్న నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

చొప్పదండి నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధిపనులకుసైతంనిధులుకేటాయించిసహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

చొప్పదండినియోజకవర్గంఅభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే సత్యం కు హామీ ఇచ్చారు.

చొప్పదండినియోజకవర్గంఅభివృద్ధికినిధులుకేటాయించడానికిఅనుకూలంగాస్పందించినముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram